నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
ఆదివారం 5 జనవరి 2025 | పేజీలు 8

# పేద విద్యార్థులకు 'డిజేఆర్' ట్రస్ట్ చేయూత

- నేడు శ్రీహర్షిణి డిగ్రీ కళాశాలలో టాలెంట్ టెస్ట్
- ఎంపికైన విద్యార్థులకు 6వ తరగతి నుంచి ట్రస్ట్ పూర్తి సహకారం
- ఈ అవకాశాన్ని నియోజకవర్గంలోని పేద విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి
- మీడియాతో డిజేఆర్ ట్రస్ట్ నిర్వాహకులు దామచర్ల అనిషాలక్ష్మీ, తనూజలక్ష్మీలు



8 లో...







## 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం' పథకం ప్రారంభం







## ఎమ్మెల్యే దామచర్ల సొంత నిధులతో ఆర్మ్డ్ రిజర్వ్ కార్యాలయంలో వాటర్ ప్లాంట్ పునరుద్ధరణ

### ఎమ్మెల్యే దామచర్లతో కలిసి ప్లాంట్‌ను ప్రారంభించిన ఎస్పీ ఏఆర్ దామోదర్

ఒంగోలు, మేజర్‌న్యూస్: పోలీసు సిబ్బంది సంక్షేమంలో భాగంగా జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ కార్యాలయం ఆవరణలోని పునరుద్ధరించిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఎస్పీ ఏఆర్ దామోదర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రతి ఒక్కరి ఆరోగ్య రక్షణకు సురక్షిత నీరు తీసుకోవడం అవసరమని తెలిపారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ సొంత నిధులతో ప్లాంట్‌ను పునరుద్ధరించిన ఎమ్మెల్యే దామచర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఈ విధమైన సౌకర్యం ఏర్పాటు పట్ల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) కె.



నాగేశ్వరరావు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఎఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు, ఒంగోలు తాలూకా సిఐ అజయ్ కుమార్, ఆర్.ఐలు రమణ రెడ్డి,సీతారామరెడ్డి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



8 లో...

## అయిదో రోజు కొనసాగిన దేహదారుఢ్య పరీక్షలు: ఎస్పీ దామోదర్

# భూ బాధితులకు న్యాయం చేస్తాం

- భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యం
- కంచిపురం గ్రామ రెవెన్యూ సదస్సులో కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా
- ప్రభుత్వ భూముల పరిరక్షణ, ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు: ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర
- ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం' పథకం ప్రారంభం
- సామాజిక ఆరోగ్య కేంద్రం సందర్శన
- ఆసుపత్రి అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయం: ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర



కనిగిరి, మేజర్‌న్యూస్: భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా రెవెన్యూ సదస్సులను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా చెప్పారు. శనివారం కనిగిరి మండలం పునుగోడు పంచాయతీలో జరిగిన కంచిపురం గ్రామ రెవెన్యూ సదస్సులో స్థానిక శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డితో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మట్లాడుతూ డిసెంబరు 6 నుంచి జనవరి 8 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో 14 వేల వరకు దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఎమ్మెల్యే ఉగ్ర మాట్లాడుతూ ప్రభుత్వ భూముల పరిరక్షణ, భూ సమస్యలకు సత్వర పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్‌రెడ్డి. డి.ఎల్.డి శ్రీనివాసరెడ్డి, తహశీల్దార్ ఆశోక్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

**ఏడుగురికి సీమంతం:** సి.డి.పి.ఓ. సరోజిని ఆధ్వర్యంలో ఏడుగురు గర్భిణీలకు కలెక్టర్ సీమంతం చేశారు. ప్రతి బిడ్డ బాల్యం బంగారుమయం కావడానికి జిల్లా యంత్రాంగం

మిగతా 3లో

## అక్షర వెలుగు వాచకం ఆవిష్కరించిన కలెక్టర్ జె.వెంకటమురళి



బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లాలోని డ్వాక్రా మహిళా సంఘాలలో ఉన్న చదువురాని మహిళలకు చదవడం రాయడం నేర్పించడంతో పాటు, వారికి ఆర్థిక అక్షరాస్యతను, సాంకేతిక అక్షరాస్యతను అందజేసి, వారి జీవన ప్రమాణాలను మెరుగు పరిచే ఉద్దేశ్యంతో వయోజన విద్యా శాఖ- ఎస్ ఇ ఆర్ పి లు చేపట్టిన ఉల్లాస్ కార్యక్రమానికి సంబంధించిన అక్షర వెలుగు వాచకములను కలెక్టరు ఆవిష్కరించారు. స్వయం సహాయక బృందాల మహిళలు రోజూ తరగతులకు హాజరై, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ జగన్మోహనరావు, నోడల్ అధికారి మధుసూదన రావు, డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ పద్మ, పర్యవేక్షకులు కొణిదల మనోరంజన్, ప్రసాద్, వెంకటస్వామి, హెచ్డి యాంకర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఆలపాటి విజయానికి కృషి చేయండి



రేపల్లే, మేజర్‌న్యూస్: కృష్ణ గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎన్నికలలో టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయానికి పార్టీ శ్రేణులు కృషి చేయాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన పట్టభద్రుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కృష్ణ గుంటూరు జిల్లాల ఉమ్మడి అభ్యర్థిగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అభ్యర్థిగా ఎంపిక కావడం అభినందనీయమన్నారు. ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయానికి పార్టీ శ్రేణులు అంతా కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్థి మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, కృష్ణ పశ్చిమ డేటా నీటి సంఘాల చైర్మన్ పంతాని మురళిధరరావు,మత్తి భాస్కర రావు, అనగాని శివప్రసాద్, ప్రైవేట్ స్కూల్ యజమానులు టీచర్లు గ్రాడ్యుయేట్లు పాల్గొన్నారు.

## బాలికా సంరక్షణపై అవగాహన సదస్సు




వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: బాలికా సంరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తూ వారి సంరక్షణకు కృషి చేస్తున్నదని ఐసిడిఎస్ సూపర్వైజర్ మాధవి పేర్కొన్నారు.శనివారం మండల పరిషత్ కార్యాలయం రోశయ్య మీటింగ్ హాల్లో చైల్డ్ రైట్స్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో బాలికల సంరక్షణ పై అవగాహన సదస్సు నిర్వహించారు.తహసిల్దార్ సుశీల అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు అధికారులు పాల్గొని బాలికా సంరక్షణ పై పలు సూచనలు అందజేశారు. కార్యక్రమంలో చుండూరు సిఐ శ్రీనివాసరావు,మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు,చైల్డ్ అడ్వకేసి ఫౌండేషన్ ప్రోగ్రాం మేనేజర్ శ్రీనివాసరావు,మహిళా సంరక్షణ కార్యదర్శులు, ఆరోగ్య శాఖ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం

బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: రోడ్డు ప్రమాదానికి గురై గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న క్షతగాత్రుడు కుటుంబ సభ్యులకు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించినట్లు ఆర్గనైజేషన్ కార్యవర్గ సభ్యులు తెలిపారు. బాపట్ల మండలం గోపాపురం కు చెందిన దండమూడి ఆనంద్ డిసెంబర్ నెలలో రోడ్డు ప్రమాదానికి గురైన బాధితుడి కుటుంబ సభ్యులకు ఆర్గనైజేషన్ ద్వారా శనివారం నగదు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు గోపి, కార్యదర్శి బత్తుల సురేష్, ట్రెజరర్ జోగి సువర్ణరాజు, సభ్యులు మద్దిబోయిన గోపి,శుభని,షేక్ కరీం, కొక్కిరాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# హైందవ శంఖారావం సభకు తరలిరండి: బండ్రెడ్డి రజని



బాపట్ల, మేజర్‌న్యూస్: విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో కేసరపల్లి లో నేడు నిర్వహించనున్న హైందవ శంఖారావం బహిరంగ సభకు బాపట్ల పరిసర ప్రాంతాలనుండి హిందువుల ఐక్యత తెలిపేలా వేలాదిగా తరలి రావాలని కోరారు విశ్వహిందూ పరిషత్ సభ్యురాలు బండ్రెడ్డి రజని. బాపట్ల పట్టణం భీమా వారి పాలెం మహాలక్ష్మి అమ్మవారు చెట్టు దగ్గర విశ్వహిందూ పరిషత్ సభ్యులు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో రజని విఐపి పాసులు సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా రజని మాట్లాడుతూ హిందూ ఆలయాలు ప్రభుత్వాల చేతిలో పెట్టుకొని ఇష్టం వచ్చినట్టు చేస్తున్నారని, ఆలయాలకు వచ్చే ఆదాయాన్ని కూడా దారి మళ్ళిస్తున్నారని ఆరోపించారు. ధూప దీప నైవేద్యాలకు కూడా ఇబ్బంది పడే ఆలయాలు ఉన్నాయన్నారు. అందుకే భక్తులే స్వయం ప్రతిపత్తితో నిర్వహించాలనే డిమాండ్ తో ఈ హైందవ శంఖారావ సభ నిర్వహిస్తున్నారని వీ హెచ్ పి ఆధ్వర్యంలో జరిగే ఈ సభకు వచ్చేవారికి ఎటువంటి ఇబ్బందుల లేకుండా చేశారని పేర్కొన్నారు. ఈరోజు జరుగుతుంది సభకు వేలాదిగా హిందువులు తరలిరావాలని కోరారు.

# రియల్ టైం గవర్నెన్స్ విధానం పరిధిలోకి దేవాదాయ శాఖ



అద్దంకి, మేజర్‌న్యూస్: దేవాదాయ శాఖను రియల్ టైమ్ గవర్నెన్స్ విధానం (ఆర్‌ఎజీఎస్) పరిధిలోకి తీసుకొచ్చి నట్లు ఆశాఖ కమిషనర్ ఎస్ సత్యనారాయణ అన్నారు. శింగరకొండ ప్రసన్నాంజ నేయ స్వామి, లక్ష్మీనరసిం హస్వామి ఆలయాల్లో శనివారం ఆయన ప్రత్యేక పూజలు చేశారు. రెండు దేవాలయాల్లో జరుగు తున్న నిర్మాణ పనులను పరిశీలించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆల యాల్లో జరిగే అన్నదానం, ప్రసా దాలు, పారిశుద్ధ్యం వంటి విషయాలను నిశితంగా పరిశీలిస్తున్నామన్నారు. భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఆలయాల్లో జరుగుతున్న సేవల పట్ల స్వీయ-పరిశీలన చేస్తున్నట్లు చెప్పారు. ఆలయాల్లో పూర్తిస్తాయిలో ఆధ్యాత్మిక పరమైన వాతావరణం కల్పించడం కోసం ఆర్టీజీఎస్ విధానాన్ని తొలివిడతలో ఏడుదేవాలయాల్లో అమలు చేస్తున్నామన్నారు. ఇందులో సింహాచలం, అన్నవరం, ద్వారకా తిరుమల, విజయవాడ కనకదుర్గమ్మ, శ్రీకాళహస్తి, శ్రీశైలం, కాణిపాకంలో అమలు చేస్తున్నట్లు వివరించారు. స్వామి వారి నివేదనలో జాతీయ ఆవు నెయ్యినే వాడాలని ఆదేశించినట్లు కమిషనర్ వివరించారు. దేవాలయం లోపల, వెలుపల పారిశుద్ధ్యం, క్యూలైన్ల నిర్వహణ విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చామన్నారు. వైదిక పరమైన నిర్ణయాలు అర్చకులు మాత్రమే తీసుకుంటారని, పరిపాలనా పరమైన నిర్ణయాలను ఆయా కార్యనిర్వహణాధికారి/ సహాయ కమిషనర్లు చూసుకుంటారని తెలిపారు.

# ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుక



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు పంచాయతీ శివారు అద్దేపల్లి గ్రామంలోని భవిత సెంటర్ నందు ప్రత్యేక అవసరాలు గల చిన్నారులకు సమగ్ర శిక్ష ఆంధ్రప్రదేశ్ బాపట్ల జిల్లా వారి ఆదేశానుసారం శనివారం లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుక ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ దేవరాజ్ విచ్చేసి లూయిస్ బ్రెయిలీ కనుగొన్న బ్రెయిలీ లిపి గురించి చిన్నారులకు తెలియజేశారు.అంతేగాక లూయిస్ బ్రెయిలీ అంధుల పాలిట పితామహుడుగా ప్రశంసించపడదగినవాడని అన్నారు. ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రశాంతి మాట్లాడుతూ అవసరాలు గల చిన్నారులను కూడా కలుపుకుని విద్య వైద్య సదుపాయాలు కలిగిన ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ పథకం చిన్నారులు గల తల్లిదండ్రులకు వారి పిల్లలకు ఎంతో ఉపయోగంగా ఉందని తెలిపారు.ఇచ్చట ప్రత్యేక విద్యను అందిస్తున్న ఈ డి టీచర్స్ అయిన మేరీ ఇవాంజిత,రత్నాకర్ సేవలు కొనియాడదగినవని తెలిపారు. చిన్నారులకు బహుమతులు,స్వీట్లు, అరటి పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల సిబ్బంది లలిత,భువనేశ్వరి, సునీత,భట్టిప్రోలు శ్రీనివాసరావు, చిన్నారులు,వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నేడు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ఆదివారం జరుగుతుందని,తెలుగుదేశం పార్టీ కూటమి నాయకులకు,కార్యకర్తలకు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా శనివారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఆదివారం సాయంత్రం గం.6-00 లకు భట్టిప్రోలు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ప్రాంగణం నందు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు, నాయకులతో నూతన సంవత్సర సందర్భంగా ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయబడినదన్నారు.ఈ సమావేశమునకు భట్టిప్రోలు గ్రామంలోని తెలుగుదేశం పార్టీ కూటమి లోని కార్యకర్తలు, నాయకులు,అభిమానులు అందరూ తప్పక విచ్చేసి సమావేశమును జయప్రదము చేయవలసిందిగా సాయిబాబా కోరారు. తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత భట్టిప్రోలు గ్రామంలో జరిగిన పలు అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించినటువంటి విషయాలను ఈ సమావేశంలో తెలియజేయబడునని,ఈ సమావేశమునకు తామెల్లరు తప్పక హాజరు కావలసిందిగా మరియు నా యొక్క వ్యక్తిగత ఆహ్వానంగా భావించి సమావేశమును జయప్రదం చేయవలసిందిగా సాయిబాబా కోరారు.

# అమ్మవారి సన్నిధానంలో విశ్రాంత ఈవో నాగేశ్వరరావుకు సత్కారం



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్:చందోలు భగలాముఖి అమ్మవారు గ్రామదేవ స్థానములలో ఈవో గా పని చేస్తూ డిసెంబర్ 31న రిటైర్డ్ కాబడిన కొణిదన నాగేశ్వరరావుకి భగలాముఖి అమ్మవారి ఆలయంలో సత్కారించారు. ఈ కార్యక్రమానికి కే.మోహన్ రావు అధ్యక్షత వహించగా బాపట్ల రేపల్లె డివిజన్ ఇన్స్పెక్టర్లు ఎస్ కుమార్ బాబు, ఎం గోపి అతిథులుగా విచ్చేశారు. అభిమాన కార్య నిర్వహణాధికారులు..ఏ. శ్రీనివాసరావు,ఎంవీఎస్ వర్మ,నిడమానూరి శ్రీనివాసరావు, ఏ.శ్రీనివాసరెడ్డి,మల్లెల రమేష్,ఆర్ నాగమల్లేశ్వరరావు వివిధ ఆలయాల అర్చక స్వాములు, దేవాలయాల సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత కే.నాగేశ్వరరావు మాట్లాడుతూ నేను సామాన్య వ్యక్తిని ఇంత మంది సహచర ఈవోలు అభిమానముతో ఇంత గొప్ప సన్మానం జరగడం నా అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు. దేవాలయాల ఉన్నతాధికారులు కె బి శ్రీనివాస రావు డిప్యూటీ కమిషనర్ గుంటూరు, జయ సూర్యప్రకాశరావు డిఇఓ బాపట్ల వారు అభినందనలు తెలిపారు.

## పాండురంగ స్వామి గుడిలో ప్రత్యేక ప్రార్థనలు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం చీలు రోడ్డులో వేంచేసి ఉన్న రుక్మిణీ సమేత పాండురంగ స్వామి వారి దేవాలయ ప్రాంగణము నందు ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శనివారం 20 వ రోజు అమ్మవారి 20వ పాశురం పటించడం జరిగింది. అనంతరం విష్ణు సహస్రనామం లలితా సహస్రనామం కృష్ణాష్టకం హనుమాన్ చాలీసా గోవింద నామాలు పాటించి నైవేద్యం నిరాజన మంత్రపుష్పాలు విచ్చేసినటువంటి భక్తులందరికీ తీర్థ ప్రసాద వినియోగ కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని ఆలయ అర్చకులు రొంపిచర్ల కేశవాచార్యులు తెలియజేశారు. ఈ పూజా కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## ఉచిత దంత వైద్యశిబిరం



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం విజయలక్ష్మిపురం రోటరీ కమ్యూనిటీ హాల్ నందు శనివారం రోటరీ క్లబ్ బాపట్ల వారి ఆధ్వర్యంలో సిబార్ దంత వైద్య కళాశాల, రొటార్యన్ మోరిశెట్టి సుధీర్ కుమార్, లావు మోహన్ కృష్ణ వారి సౌజన్యంతో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య పరీక్షలు చేయించుకోవడానికి వచ్చిన వారికి డాక్టర్ ఫణి కృష్ణ, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ పాలకాయల బాల స్వా మి, డాక్టర్ వినీలా, డాక్టర్ నయిమా దంత వైద్య పరీక్షలు నిర్వహించి వారికి వైద్య సహాయం అందించారు. బాపట్ల ప్రజలు 100 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమం లో రోటరీ క్లబ్ బాపట్ల కార్యవర్గ సభ్యులు, వైద్య సహాయ సిబ్బంది 15 మంది పాల్గొన్నారు.

## డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం



ఉలవపాడు, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తహశీల్దార్ వి.లావణ్య, ఎంపీడీఓ యన్.విజయ, ప్రిన్సిపాల్ కె.శ్రీనివాసరావు పర్యవేక్షణలో డొక్క సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుధారాణి, మండల విద్యాశాఖాధికారి పి.వి.రమణ య్య,స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివ నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు, ఉత్తమ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లుగా ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మెమోంటోలను బహుకరించారు.








# భూ బాధితులకు న్యాయం చేస్తాం

మొదటి పేజీ తరువాయి చేపట్టిన ప్రత్యేక చర్యలకు అందరూ సహకరించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

**విద్యతో పాటు ఆరోగ్యంపై శ్రద్ధ:**

విద్యార్థులకు నాణ్యమైన బోధనతో పాటు వారి ఆరోగ్యంపైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని కలెక్టర్ చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ కళాశాలల్లో ప్రవేశపెట్టిన 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం' పథకాన్ని శనివారం కనిగిరిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డితో కలిసి ప్రారంభించి విద్యార్థులతో కలిసి వారు భోజనం చేశారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో కలెక్టర్, ఎమ్మెల్యే మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ. కేశవర్ధన్‌రెడ్డి, డి.ఎల్.డి.ఓ. శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ చైర్మన్ గఫూర్, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ముందుగా పునుగోడులోని ఎస్టీ కాలనీ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు.

**ఆసుపత్రి సందర్శన:**

కలెక్టర్, ఎమ్మెల్యేలు కనిగిరి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఉగ్రనరసింహారెడ్డి సహకారంతో జిల్లాలోనే మొట్టి మొదటిసారిగా కంగారూ మదర్ కేర్ (కె.ఎం.సి.) విధానాన్ని ఈ ఆసుపత్రిలో అమలు చేస్తున్న నేపథ్యంలో దీనితోపాటు ఇక్కడి ఇతర సదుపాయాలను కలెక్టర్ పరిశీలించారు. ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే చెప్పారు. ప్రజలందరూ ఈ సదుపాయాలను వినియోగించుకోవాలని సూచించారు.

శాసనసభ్యుని పిలుపు మేరకు ఆసుపత్రి అభివృద్ధి కోసం హెచ్.ఎం.పాడు తెదేపా మండలాధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి, స్థానికులు చీకటి వెంకటసుబ్బయ్య ప్రజల నుంచి విరాళంగా సేకరించిన రూ.2లక్షల చెక్కును కలెక్టర్‌కు అందించారు.

**మార్చురీ ఫ్రీజర్ బాక్సులు ప్రారంభం:**

మానవతా స్వచ్ఛంద సంస్థకు దాతలు ఇచ్చిన రెండు మార్చురీ ఫ్రీజర్ బాక్సులను వీరు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. నియోజకవర్గంలో అవసరాలకు తగినట్లుగా వినియోగిస్తాని స్వచ్ఛంద సంస్థ జిల్లా చైర్మన్ సోమిశెట్టి శ్రీనివాసులు తెలిపారు. గతంలో మూడు బాక్సులను ఇచ్చామని, ఇప్పుడు మరో రెండు ఇస్తున్నామని దాతలు నీలిశెట్టి గురవయ్య, మామిడి రమేష్ తెలిపారు. దాతలను, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులను కలెక్టర్, ఎమ్మెల్యే అభినందించారు.

అదే విధంగా లూయిస్ బ్రెయిలీ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి నివాళి ఘటించారు. ఇద్దరు అంధులకు వాకింగ్ స్టిక్స్ అందజేశారు.









## ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

మార్టూరు, మేజర్‌న్యూస్: ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి అని మార్టూరు సీఐ ఏం.శేషగిరిరావు అన్నారు. శనివారం బొల్లాపల్లి టోల్ ప్లాజా వద్ద జాతీయ రహదారిపై హెల్మెట్ లేని వాహనదారులకు సీఐ కౌన్సిలింగ్ ఇచ్చారు. జరగరాని జరిగితే ఎవరు బాధ్యులంటూ వాహనదారులను హెచ్చరించారు. ఈ సందర్భంగా హెల్మెట్ ధరించనీ వాహనాలు సీజ్ చేసి వెయ్యి రూపాయలు అపరాధ రుసుము విధించారు.

## ఉరి వేసుకుని యువకుడు మృతి



కంభం, మేజర్‌న్యూస్: మండలంలోని హజరత్ గూడెం గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన సుధీర్ అనే యువకుడు కుటుంబ కలహాలతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డ సందర్భంలో కుటుంబ సభ్యులు సుధీర్‌ని కంభం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కానీ అప్పటికే యువకుడు మృతి చెందాడని వైద్యులు పరీక్షించి తెలిపారు. జరిగిన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తల్లి, కూతుర్లు అదృశ్యంపై కేసు నమోదు



వేటపాలెం, మేజర్ న్యూస్: మండలంలోని అక్కయ్యపాలెంకు చెందిన స్వైమ్లీ (20) అనే యువతి రెండేళ్ల నిత్య ప్రియ అనే పాప గత నెల డిసెంబర్ 31వ తేదీ రాత్రి ప్రార్థనకు చర్చికి వెళ్లివస్తామని వెళ్లి తిరిగి రాకపోవడంతో ఆందోళన గురైన కుటుంబీకులు బంధువులను, స్నేహితులను నిచారించగా జడ తెలియలేదు తల్లి వసంత పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించగా మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు వేటపాలెం ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

## కోటతిప్పలలో రెవెన్యూ సదస్సు

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కోటతిప్పల గ్రామంలో శనివారం మండల తహసీల్దార్ దిలీప్‌కుమార్ అధ్యక్షతన రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం వచ్చిన అర్జీలు 12 ఆన్లైన్ కొరకు-10, జాయింట్ ఎల్‌పియం విభజన కొరకు-1 వేరే వారు ఆన్లైన్ చేసుకొనుట తొలగించుట గురించి వచ్చాయి. ఈ మండల సర్వేయర్ కాకర్ల రమణయ్య, గ్రామ రెవిన్యూ అధికారి గురుస్వామి, గ్రామ సర్వే అధికారి లక్ష్మీనారాయణ, దేవాదాయ శాఖ ఈఓ శంకర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## 'నేటి దినపత్రిక సూర్య' క్యాలెండర్ ఆవిష్కరణ



గిద్దలూరు,మేజర్‌న్యూస్: 2025 నూతనసంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ భారతీయ జనతాపార్టీ పట్టణ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్ చేతుల మీదుగా జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, బిజెపి నాయకులు మారుతి ప్రసాద్, మునగనూరి రామకృష్ణ టౌన్ జనరల్ సెక్రెటరీ, జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులు, రిపోర్టర్లు మోతుకూరి నెమలిగుండం, శేఖర్, సత్యనారాయణ, రఫీ, మున్న, ప్రసాద్, సుధీర్, గంగాధర్, కుమార్, కాశిరెడ్డి, బిఆర్కె కాజా హుస్సేన్, రహిమాన్, అశోక్ పాల్గొన్నారు.

## 'మనం - మన గ్రంథాలయం'



ఒంగోలు, మేజర్‌న్యూస్:జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నెలలో మొదటి శనివారం 'మనం - మన గ్రంథాలయం' కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గ్రంథాలయంలోని అన్నీ విభాగాలు, పుస్తకాలు, ర్యాకులు, పుస్తకాలను నీటుగా అమర్చటం, గ్రంథాలయం పరిసరాలను శుభ్రపరచుకోవటం జరిగింది. ఈ సందర్భంగా ఉపగ్రంథపాలకురాలు బొమ్మల కోటేశ్వరి మాట్లాడుతూ నెలలో మొదటి శనివారం గ్రంథాలయంలోని విభాగాలను, పుస్తకాలను, పరిసరాలను సిబ్బంది, పాఠకులు అందరూ కలిసి శుభ్రం చేసుకోవటం సంతృప్తినిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది కె. సంపూర్ణమ్మ, పి. ఇమ్మానుయేలు, యస్.యన్. అనిల్‌బాబు, పాఠకులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలకు మంత్రి గొట్టిపాటి పరామర్శ



బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలో రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్ శనివారం పలు కుటుంబాలను పరామర్శించారు. టిడిపి సీనియర్ నేత ఎస్ఎల్ గుడిపాడు మాజీ సర్పంచ్ రావులపల్లి గోవిందు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతి చెందగా వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే ఎస్.ఎల్ గుడిపాడు గ్రామంలోనే బండ్ల కృష్ణమూర్తి అనారోగ్యంతో బాధపడుతుండటంతో వారిని పరామర్శించి ఆరోగ్య విషయమై వాకబు చేశారు. ఆయన వెంట మండల నాయకులు, గ్రామ నాయకులు తదితరులు ఉన్నారు.



# విద్యార్థుల భవిష్యత్ కార్యాచరణకు చంద్రబాబు కృషి

వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: భావితరాల భవిష్యత్తు బాగుండాలని సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు తెలియజేశారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ప్రారంభ కార్యక్రమం శనివారం వేమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఆనందబాబు మాట్లాడుతూ గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో కాలేజీ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకం అమలు జరిగిందన్నారుతరువాత అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని రద్దు చేసిందని గుర్తు చేశారు.తిరిగి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం మహాను భావురాలు డొక్కా సీతమ్మ పేరున ఇంటర్ విద్యార్థు లకు మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించడం జరిగిందన్నారు.రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు నాయకత్వంలో ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా చేయాలనే ఉద్దేశంతో విద్యా శాఖను పటిష్టంగా నిర్వహిస్తున్నారని తెలియజేశారు. విద్యా



ర్థులు సదవకాశాన్ని సద్వినియోగపరుచుకుని ఉన్నత విద్యా ప్రమాణాలు అలవర్చుకోవాలని ఎమ్మెల్యే ఆనందబాబు తెలియజేశారు.ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ గాయత్రి,మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, తహసిల్దార్ సుశీల,ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి పద్మజ,ఉపాధ్యాయులు విద్యార్థులు,మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ విజయ బాబు,టిడిపి నాయకులు వి ఎస్ కే ప్రసాద్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా, వేమూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త వూసా రాజేష్,వేమూరి మురళీకృష్ణ,కుచ్చలపాడు సర్పంచ్ గాజుల వెంకటసుబ్బయ్య,టిడిపి, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి కృషి: గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. దర్శి పట్టణంలోని కురిచేడు రోడ్‌లోని ఏపీ మోడల్ స్కూల్‌లో శనివారం దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సొంత నిధులతో విద్యార్థులకోసం 100 పరుపులు పంపిణీ చేస్తారు. తదుపరి క్లాస్ రూమ్‌కి వెళ్లి విద్యార్థిని, విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. తన సొంత నిధులతో ఆమె కొనుగోలు



చేసి విద్యార్థులు కు అందచేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీతో పాటు మాజీ శాసనస భ్యులు నారపుశెట్టి పాపారావు , స్కూల్ ప్రిన్సిపాల్, విద్యాకమిటి చైర్మన్ గోపుశెట్టి అనూష, విద్యార్థిని, విద్యార్థులు ఉన్నారు.

## విద్యతోనే భవిష్యత్తు

దొనకొండ, మేజర్‌న్యూస్: విద్యార్థులు బాగా చదివితే మంచి భవిష్యత్తు ఉంటుందని దర్శి నియోజకవర్గ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి అన్నారు. బూచేపల్లి వెంకాయమ్మ సుబ్బారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యం లో మండలంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థు లందరికీ స్టడీ మెటీరియల్ పంపిణీలో భాగంగా దొనకొండలోని జిల్లా పరిషత్ పాఠశాలలో దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకయ్యమ్మ చేతులు మీదుగా శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో ప్రతి విద్యార్థి మంచి ప్రతి



భ కనబరిచి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి మంచి మార్కులు తెచ్చుకో వాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు రామాంజనేయులు, మాజీ మండల కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పౌష్టికాహారమే లక్ష్యంగా డొక్కా సీతమ్మ భోజనం పథకం

పొదిలి, మేజర్‌న్యూస్: ప్రతి పేద విద్యార్థికి పౌష్టికమైన మధ్యాహ్న భోజనం అందించటమే డొక్క సీతమ్మ భోజన పథకం లక్ష్యమని టిడిపి నాయకులు కొనియాడారు. మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు శనివారం స్థానిక విశ్వనాధపురంలోని జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రతి పేద విద్యార్థికి పౌష్టికాహారం అందించడమే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,



విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ల ఏమన్నారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారులు, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, టిడిపి నాయకులు విద్యార్థులతో కలిసి సామూహిక భోజనం చేశారు. కార్యక్రమంలో పట్టణ, మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు కేటాయించాలి

దర్శి, మేజర్‌న్యూస్: మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ శాఖ మంత్రి నారాయణను విజయవాడలోని తన క్యాంప్ కార్యాలయంలో దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్, రాష్ట్ర తెలుగు రైతు అధ్యక్షులు మారెడ్డి శ్రీనివాసరెడ్డితో కలిసి మంత్రి నారాయణను చైర్మన్ పిచ్చయ్య కలిశారు. దర్శి టౌన్ పరిధిలోని పలు సమస్యలను మంత్రి నారాయణ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా దర్శి మున్సిపల్ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించి, అవస రమైన నిధులను సమకూర్చాలని నారాయణను కోరా రు. అందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి దర్శి నియోజకవర్గం అభి



వృద్ధికి అన్ని విధాల అండగా ఉం టామని, దర్శి మున్సిపాలిటీ పరిధిలోని అభివృద్ధి పను లకు అవసరమైన నిధులు మంజూరు చేసేందుకు మున్సిపల్ చైర్మన్ పిచ్చయ్యకు హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# మధ్యాహ్న భోజనం పథకాన్ని ప్రారంభించిన వేగేశన

పిట్టలవానిపాలెం మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రారంభించారు. అనంతం స్టూడెంట్స్ తో కలిసి భోజనం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం ఇప్పటివరకూ లేని విధంగా ఇంటర్మీడియెట్ విద్యార్థులకు మధ్యాహ్న బడి భోజనం ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇది ప్రభుత్వ కాలేజీల్లో చదివే విద్యార్థులకు ఎంతో ఉపయోగం కాలేజీల్లో చేరే విద్యార్థుల సంఖ్య పెరుగుతుంది. మాది ప్రజల ప్రభుత్వం... మంచి చేసే ప్రభుత్వం విద్యవికాసం కోసం చర్యలు తీసుకునే ప్రభుత్వం విద్యార్థుల ఆకలి తీర్చడం ఒక్కటే మా లక్ష్యం కాదు రుచికరమైన, ఆరోగ్యకరమైన, పోషక విలువలతో కూడిన ఆహారం అందించడం మా ప్రభుత్వం బాధ్యత అన్నారు. విద్యార్థుల ఉత్తమ అభ్యాస ఫలితాలను సాధించడానికి ఉపయోగపడుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనంను ఇప్పుడు ఇంటర్మీడియెట్ విద్యార్థులకు ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆకలి తీర్చి అన్నపూర్ణమ్మ మహాతల్లి డొక్కా సీతమ్మ పేరు ఈ పథకానికి పెట్టడం మా ప్రభుత్వం ఈ పథకానికి ఎంత ప్రాధాన్యం ఇస్తుందో తెలియజేశాం. రాష్ట్రవ్యాప్తంగా 44,119 పాఠశాలల ద్వారా 33,81,041 విద్యార్థులకు మిడ్ మీల్స్ అందిస్తున్నాం.14 జిల్లాల్లో 23



సెంట్రలైజ్డ్ కిచెన్స్ ద్వారా 6 ఎన్జీవో లు మిడ్ డే మీల్స్ అందజేస్తున్నాయి. డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం కోసం కేంద్ర ప్రభుత్వం 432 కోట్లు ఇస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం 1422 కోట్లు ఇస్తోంది. మొత్తంగా ఏడాదికి 1854 కోట్లతో పథకాన్ని సమర్ధవంతంగా, పారదర్శకంగా అమలు చేస్తున్నాం. విద్యార్థులకు 6 రోజులు ఆరు రకాల మెనూ వండి వడ్డిస్తున్నారు. విద్యార్థులకు వారానికోసారి 5 రోజుల ఉడికించిన గుడ్లు, 3 రోజుల వేరుశెనగ బెల్లం చిక్కీ,3 రోజులు రాగి జావ అందిస్తున్నాం. నాణ్యమైన ఆహారపదార్థాలు, గుడ్లు సరఫరా కోసం టెండర్లు పిలిచి పారదర్శకంగా సరఫరాదారులను ఖరారు చేశాం. గత టెండర్లతో పోల్చితే గుడ్ల రవాణా ఖర్చు 25%కి తగ్గింది. పాఠ శాలలకు గుడ్లు సకాలంలో సరఫరా అవుతున్నాయో లేదో పర్యవేక్షణ కోసం జిపిఎస్ ట్రాకింగ్ సిస్టమ్ అమర్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలతో హనుమాన్ చాలీసా పారాయణం

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వేటపాలెం రావూరిపేటలో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి దేవస్థానం నందు జరుగుతున్న ధనుర్మాస మహోత్సవ కార్యక్రమంలో శనివారం వెంకటనారాయణ ధర్మపత్ని రజనీ సహకారంతో ఓం బ్రహ్మ శ్రీ సద్గురు శివ కేశవ జగన్నాథ భజన సమాజం మహిళ భక్తులచే 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించడం జరిగింది. అనంతరం వారిని శ్రీరామ సేవా సంఘం తరపున సత్కరించిరి. ఈ కార్యక్రమంలో రావూరుపేట ప్రజలు విశేషంగా పాల్గొని చాలీసా పారాయణం చేయడం జరిగింది. వచ్చిన భక్తులకు ఆంజనేయ స్వామి తీర్థ ప్రసాదములతో పాటు అన్న వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ



కార్యక్రమంలో శ్రీరామ సేవా సంఘం అధ్యక్షులు కొత్త శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు గట్ట రమేష్, దోగుపర్తి వెంకట సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి అనుమాల శెట్టి వెంకట సురేష్, సహాయ కార్యదర్శులు సూర్యప్రకాష్, శనగపల్లి శ్రీకృష్ణ మోహన్ రావు, కోశాధికారి దూగుబత్తి బాలకృష్ణ, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## కళాశాల విద్యార్థుల కోసం రుచికరమైన భోజనం

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమ పాలనలో ఇంటర్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజనం అందించాలనేది ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లక్ష్యమని టిడిపి సీనియర్ నాయకుడు, మరియు రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ తెలియజేశారు. శనివారం మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఆరోగ్యకరమైన భోజనాన్ని ప్రభుత్వం అందిస్తుం దన్నారు. దీనివలన విద్యార్థుల శాతం పెరుగుతుం దన్నారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్ర సాద్ ఈ కాలేజీ నూతన భవన నిర్మాణ ఏర్పాటుకు త్వరలోనే శంకుస్థాపన



చేయనున్నట్లు ఆయన చెప్పారు. మరో ముఖ్య అతిథి తాసిల్దార్ షాకీర్ పాషా మాట్లాడు తూ ప్రభుత్వం విద్యార్థుల కోసం ప్రవేశపెట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకాన్ని విద్యార్థులు సద్వినియోగ పర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సీత, ఎంఈఓ 2 శేషు గోపాలం, జిల్లా పరిషత్ పాఠశాల ప్రధా నోపాధ్యా యులు శ్రీమన్నారాయణ, టిడిపినాయకులు స్వర్ణాంధ్ర బోటు అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ నరసిం హమూర్తి నాయుడు ఇమ్రాన్ ఖాన్, కళాశాల ఉపాధ్యా యిణీ ఉపాధ్యాయులు, విద్యార్థిణీ విద్యార్థులు, పాల్గొన్నారు.

## స్కౌట్ శిక్షణతో గుణాత్మకమైన మార్పు: ఎంఈవో

ఒంగోలు, మేజర్‌న్యూస్: భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సంస్థ ఆధ్వర్యంలో గత మూడు రోజుల నుంచి జరుగుతున్న బేసిక్ కోర్స్ ఫర్ స్కౌట్ మాస్టర్స్ కార్యక్రమానికి హాజరైన ఒంగోలు మండల విద్యాశాఖ అధికారి తిరుపతి కిషోర్ బాబు మాట్లాడుతూ స్కౌట్స్ శిక్షణ కార్యక్రమం మీ జీవితాన్నే మార్చేస్తుందని మీలో గుణాత్మకమైన మార్పును చూడవచ్చని ఆయన అన్నారు. గతంలో ఆయన ఎన్సిసి ఆఫీసర్ ట్రైనింగ్ పోక ముందు ట్రైనింగ్ అయిన తర్వాత వచ్చిన మార్పులను మారిన జీవన విధానాన్ని క్రమశిక్షణను గురించి స్కౌట్ ఉపాధ్యాయులకు వివరించారు. మీ పాఠశాలలో కూడా విద్యార్థులను శిక్షణ ద్వారా బాధ్యత గల పౌరులుగా తయారు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంతనూతలపాడు ఎంఈఓ డి.వెంకా రెడ్డి



మాట్లాడుతూ విద్యార్థుల్లో జీవన నైపుణ్యాలు పెంపొందించడానికి స్కౌట్స్ ఎంతగానో ఉపయో గపడుతుందని ఉన్నత చదువుల్లో కూడా రిజర్వేషన్ కల్పించబడిందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్స్‌గా డి.ఎల్.నారాయణ, బి.శివ నాగిరెడ్డి, కెవి శేషారావు, పి.వెంకట్రావు, కే.రాము పాల్గొన్నారు.



## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో శ్రీ వేంకటేశ్వరుని 'తిరుప్పావడ సేవ'

వేటపాలెం,మేజర్‌న్యూస్: మండలంలోని వేటపాలెం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ దేవస్థానం గీత మందిరంలో ధనుర్మాసం సందర్భంగా శనివారం 'తిరుప్పావడ సేవ' జరిగినది. ఈసందర్భంగా 35కేజీల పులిహారతో తయారు చేసిన శ్రీ వెంకటేశ్వర స్వామిని రకరకాల డ్రై ఫుడ్స్‌తో అలంకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి వైశ్య సంఘం, వాసవి మహిళా సంఘం కార్యకర్తలు భక్తి శక్తులతో స్వామివారిని పూజా రించడం జరిగింది. దేవస్థాన అధ్యక్షులు పత్తి ముత్తు కుమరన్ దంపతులచే పూజాకార్యక్రమం నిర్వహించారు.

## 20వ రోజు తిరుప్పావై ప్రవచనాల్లో పొన్నూరి




ఒంగోలు, మేజర్‌న్యూస్: మనిషిలో ఉన్న అహంకారాన్ని, కామక్రోధాలను తొలగించిన నాడే భగవత్ సాక్షాత్కారం లభిస్తుందని టీటీడీ ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్ట్ ఉపన్యాసకులు, స్వర్ణకంకణ గ్రహీత పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. ధనుర్మాసం సందర్భంగా సంతపేట సాయిబాబా మందిరంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న తిరుప్పావై ప్రవచనాలు 20వ రోజుకు చేరుకున్నాయి. ఈ పాశు రంలో లక్ష్మీనారాయణుడిని మేల్కొలిపే సన్నివేశాన్ని అద్భుతంగా గోదాదేవి రచించిందన్నారు. ఈ కార్యక్రమం లో అర్చకస్వాములు సుధాకర్, సాయి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. సంతపేట సాయిబాబా మంది రం అధ్యక్షులు అళహరి చెంచలరావు తెల్లవారుజామున వచ్చి తిరుప్పావై గోష్టిలో పాల్గొనే మహిళా భక్తులను అభినందించారు.

## అంతర్జాతీయ స్థాయిలో సత్తాచాటిన క్విస్ హైస్కూల్ విద్యార్థి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : క్విస్ హైస్కూల్ విద్యార్థి అంతర్జాతీయ స్థాయిలో తన సత్తాచాటాడు. హైదరాబాద్ యూసఫ్ గూడలోని కోట్ల విజయ భాస్కర్ రెడ్డి స్టేడియంలో ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్ షిప్ 2024 జరిగింది. క్విస్ స్కూల్‌లో ఆరో తరగతి చదువుతున్న సి.హెచ్.హరిహరన్‌రెడ్డి జూనియర్స్ విభాగంలో బంగారు పతకాన్ని సాధించాడు. వివిధ దేశాలకు చెందిన 1750మంది పోటీలో పాల్గొనగా వివిధ రౌండ్లు దాటుకుంటూ ఫైనల్స్‌కి చేరుకున్న హరిహరన్ మొదటి స్థానంలో నిలిచాడు. విద్యార్థులు కేవలం చదువు పరంగానే కాకుండా క్రీడల్లోనూ రాణించాలని, క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసానికి తోడ్పడతాయని క్విస్ సంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్.సూర్యకళ్యాణ చక్రవర్తి, వైస్ చైర్మన్ డాక్టర్ శ్రీగాయత్రి అన్నారు. బంగారు పతకం సాధించినందుకు హరిహరన్‌ని అభినందించారు. క్విస్ హైస్కూల్ ప్రిన్సిపల్ కమలేశ్వరి, కరాటే మాస్టర్ డి.ఎస్.కుమార్, ఉపాధ్యాయులు హరిహరన్‌ని అభినందించారు.

# పేద విద్యార్థులకు 'డిజేఆర్' ట్రస్ట్ చేయూత

### నేడు శ్రీహర్షిణి డిగ్రీ కళాశాలలో టాలెంట్ టెస్ట్

### పరీక్ష ద్వారా ఎంపికైన విద్యార్థులకు 6వ తరగతి నుంచి ట్రస్ట్ పూర్తి సహకారం

### ఈ అవకాశాన్ని నియోజకవర్గంలోని పేద విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

### మీడియాతో డిజేఆర్ ట్రస్ట్ నిర్వాహకులు దామచర్ల అనిషా లక్ష్మీ, తనూజ లక్ష్మీలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా డిజేఆర్ ట్రస్ట్ పని చేస్తుందని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ కుమార్తెలు, డిజేఆర్ ట్రస్ట్ నిర్వహకులు దామచర్ల అనిషా లక్ష్మీ, దామచర్ల తనూజ లక్ష్మీలు తెలియజేశారు. శని వారం ఒంగోలులోని వారి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నేడు జరిగే టాలెంట్ టెస్ట్ వివ రాలను తెలియజేశారు. 5వతేదీన ఒంగోలులోని శ్రీహర్షణి డిగ్రీ కళాశాల నందు టాలెంట్ టెస్ట్ చేపడుతున్నట్లు తెలిపారు. టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు 6వ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుతున్న వారికి స్కూలు ఫీజులను పూర్తిగా ట్రస్టు ద్వారా అందిస్తామన్నారు. ఉచిత విద్యాసామగ్రి పుస్తకాలు, యూనిఫామ్, బ్యాగులను అందజేస్తామ



న్నారు. ఒంగోలు నియోజకవర్గంలోని విద్యార్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని టాలెంట్ టెస్ట్‌లో పాల్గొనాలన్నారు. పేద విద్యార్థుల ఉజ్వల భవితకు డిజేఆర్ ట్రస్ట్ నిరంతరం పని చేస్తుందని తెలియజేశారు.

# విలువలకు ప్రతిరూపం 'సూర్య' దినపత్రిక

### 'సూర్య' క్యాలెండర్ ఆవిష్కరణలో డాక్టర్ బి.జవహర్




చీమకుర్తి, మేజర్‌న్యూస్: విలువలకు ప్రతిరూపం నేటి దినపత్రిక 'సూర్య'అని, విలువలతో కూడిన వార్తల తో సమాజానికి దిశ, నిర్దేశం చేస్తుందని, సమాజంలో పత్రికల పాత్ర కీలకమైందని ప్రముఖ వైద్యులు డాక్టర్ బి జవహర్ పేర్కొన్నారు. చీమకుర్తి పట్టణంలోని జవహర్ హాస్పిటల్‌లో నేటి దినపత్రిక సూర్య 2025 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో చీమకుర్తి లయన్స్‌క్లబ్ వ్యవస్థాపకులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ బి జవహర్ మాట్లాడుతూ సంచలన కథనాలు, సమాజాన్ని చైతన్య పరచే కథనాలు ఎన్నో ప్రచురిస్తూ 'సూర్య' దినపత్రిక ముందుందన్నారు. మారుతున్న పరిస్థితులకు అను గుణంగా తమ ప్రయాణాన్ని మార్చుకుంటూ ఎప్పటిక ప్పుడు వాస్తవ కథనాలను ప్రజలకు 'సూర్య' దినపత్రిక అందిస్తుందని కొనియాడారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఎప్పటికప్పుడు పాఠకుల ఆదరభిమానాలు పొందిన ఏకైక పత్రిక 'సూర్య' దినపత్రిక అని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డైరెక్టర్ చలవాది రమేష్, చీమకుర్తి సూర్య సీనియర్ రిపోర్టర్ ఎం వి రమణ రావు తదితరులు పాల్గొన్నారు.

# మండల అభివృద్ధి, సమస్యల పరిష్కారమే లక్ష్యం

### సర్వసభ్య సమావేశంలో ఎంపిపి మూడమంచు వెంకటేశ్వర్లు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంగా పనిచేసి మండల అభివృద్ధికి సమస్యల పరిష్కారానికి కృషి చేద్దామని మండల పరిషత్ అధ్యక్షుడు మూడమంచు వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం ఎంపిపి మూడ మంచు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగినది. ఈసమావేశం లో వివిధ శాఖలకు చెందిన అధికారులు శాఖాపరమైన సమాచారం సభ్యులకు వివరించారు.ఈసందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ మండలంలో ఇటీవల కురిసిన వర్షాలకు పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్ట పోయారని రైతులందరికీ ప్రభుత్వం ద్వారా నష్ట పరిహారం అందేలా ఎలాంటి అవకతవకలు లేకుండా చూడాలని వ్యవసాయఅధికారికి సూచించారు. అదే విధంగా సిఎస్ పురం,కోవిలంపాడు గ్రామాల్లో స్మశానాల అభివృద్ధికి మండల పరిషత్ నిధులు 25లక్షలు మంజూరుకు తీర్మానం చేసినట్లు అదేవిధంగా చెన్నపు నాయునిపల్లె, వెంకటాయచెరువు, గుంతచెన్నం పల్లె గ్రామాల్లో వాటర్ ప్లాంట్ల నిర్మాణానికి ప్రతిపాదనలు చెన్నపునాయునిపల్లెలో డ్రైనేజీ నిర్మాణానికి 20లక్షల రూపాయలు మంజూరుకు తీర్మానం చేసినట్లు ఎంపిపి




తెలిపారు. ఈసందర్భంగా సమావేశంలో పలువురు సభ్యులు సమస్యలను ప్రస్తావించగా సమన్వయంతో పరిష్కరించడానికి కృషిచేద్దామని ఎంపిపి అన్నారు. అనం తరం ఎంపీపీ మాట్లాడుతూ మండలాన్ని శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సహకారంతో పార్టీల కతీతంగా గ్రామాల్లో సమస్యలు అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పరిష్కరించి మండలాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసుకుందామని ఎంపిపి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మూడమంచు వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ యం.రంగసుబ్బరాయుడు, డిప్యూటీ తహశీల్దార్ పి.వెంకటేశ్వర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఖైదీలకు అందుతున్న సేవలపై ఆరా తీసిన పరిటాల



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి సబ్ జైల్‌లో ఖైదీలకు అందుతున్న సేవలపై లీగల్ ఎయిడ్ సభ్యులు పరిటాల సురేష్ అరా తీశారు. సబ్ జైల్‌లోని ఖైదీలకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. పేదలకు అందుతున్న న్యాయ సహాయం, భోజనం గురించి ఆరా తీశారు. ఖైదీలకు ఎలాంటి సమస్యలు ఉన్నా తెలియ చేయాలని సురేష్ కోరారు. ఈ కార్యక్రమంలో జైల్ సూపరింటెండెంట్ వెంకట రమణ, సిబ్బంది పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ ఫిష్ మార్కెట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని రామన్నపేట పంచాయతీ వినాయకపురం గ్రామం నందు కొత్త కాలువ వద్ద మత్స్యకారుల సౌకర్యార్థం శనివారం ఎన్టిఆర్ ఫిష్ మార్కెట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఫిష్ మార్కెట్‌ను చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య హాజరై ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, అభిమానులు, మత్స్యకారులు, ప్రజలు పాల్గొన్నారు.

## హైస్కూల్ ప్లస్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా హై స్కూల్ ప్లస్ విద్యార్థులకు కూడా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు చేసింది. శనివారం రాష్ట్ర వ్యాప్తంగా హైస్కూల్ ప్లస్ విద్యార్థులు ఉన్న హై స్కూల్స్ లో ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అందులో భాగంగా కొత్తపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న చదువుతున్న హైస్కూల్ ప్రెస్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని మండల విద్యాశాఖ అధికారి పద్మావతి, ప్రిన్సిపాల్ ఎం శ్రీదేవి ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎంఈఓ పద్మావతి మాట్లాడుతూ శనివారం నుండి హైస్కూల్ ప్లస్ విద్యార్థులకు కూడా ప్రతిరోజు మధ్యాహ్న భోజన పథకం హైస్కూల్లో అందుతుందన్నారు. ప్రిన్సిపల్ ఎం శ్రీదేవి వారందరికీ ప్లేట్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ వంశీకృష్ణారెడ్డి సిఆర్‌పి శ్రీనివాస్‌రావు, హై స్కూల్ ప్లస్ టీచర్ సురేంద్ర బాబు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## లా కళాశాల సెమినార్‌లో మండల టిడిపి అధ్యక్షుడు వెంగయ్య

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: శుక్రవారం అనంతపురం శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం న్యాయ కళాశాలలో న్యాయశాస్త్రవేత్త పొందడానికి జరిగిన సెమినార్ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు (వెంగయ్య) పాల్గొన్నారు. ఈ సందర్భంగా సెమినార్ నందు న్యాయసంభంధిత అంశాలపై డిజిటల్ బోర్డుపై విశ్లేషణ చేసి న్యాయశాస్త్రంలో తన సామర్ధ్యాన్ని ప్రదర్శించి విశ్వవిద్యాలయ న్యాయశాస్త్రవేత్తల మన్ననలు పొంది డాక్టరేట్ అర్హత సాధించారు. ఈ సందర్భంగా మండలం లోని పలువురు నాయకులు వెంగయ్యకు అభినందనలు తెలిపారు.



## మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం



సంతనూతలపాడు, మేజర్ న్యూస్: మండలం లోని మైనంపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మధ్యాహ్న భోజన పథకాన్ని ఎంఈఓ డి.వెంకారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డివిఎల్ నరసింహారావు, ఎస్.ఎం.సి చైర్మన్ ఆకుల బ్రహ్మయ్యలు ప్రారంభించారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు పోషక విలువలతో కూడిన మంచి ఆహారాన్ని ప్రభుత్వం అందించాలని లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని హైస్కూలతో పాటు కళాశాలలకు కూడా విస్తరింప చేయటం ఎంతో హర్షనీయమని ఎంఈఓ వెంకారెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు. విద్యార్థులతో పాటు అధికారులు సహాపంతి భోజన కార్యములో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి వైస్ చైర్మన్ టి.అంజలి, ఉపాధ్యాయులు ఓబుల్ తదితరులు పాల్గొన్నారు.

## పిచ్చయ్య భౌతికకాయానికి ఎరిక్షన్‌బాబు నివాళి



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పుల్లలచెరువు టీడీపీ నాయకులు పసుపులేటి పిచ్చయ్య గత కొంత కాలంగా అనారోగ్యతో బాధపడుతూ శనివారం తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పుల్లలచెరువు చేరుకుని పిచ్చయ్య భౌతికకాయానికి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎరిక్షన్ బాబుతోపాటు టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు పయ్యావుల ప్రసాద్, సీనియర్ నాయకులు కాకర్ల కోటయ్య, శనగ నారాయణ రెడ్డి, కొలకలూరి కుమార్, గజ్వల్లి భాస్కర్, మేదికొండ లక్ష్మణ్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈ.సి.సి.ఈ కార్యక్రమం



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఉలవపాడు, వీరేపల్లి, కరేడు, భీమవరం హెక్టార్లలో పూర్వ బాల్యారంభ సంరక్షణ విద్య-ఈసిసిఈ కార్యక్రమాన్ని సిడిపిఓ టి.అరుణ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలచే అంకెలు, అంకెలతో పాటలు, అంకెల ద్వారా ఆటలు ఆడించడం, క్రియేటివిటీ యాక్టివిటీస్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా పిల్లలకు కలిగే చిన్న కండరాలు, పెద్ద కండరాల అభివృద్ధి, భాషాభివృద్ధి గురించి తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ ఏ.విజ యం, ఎం.నాగలక్ష్మి, ఉపాధ్యాయులు, అంగన్వాడి కార్యకర్తలు, తల్లులు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ సిఓఓగా బాపట్ల వాసి



బాపట్ల, మేజర్‌న్యూస్: అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ గా పూర్వపు బాపట్ల మున్సిపల్ కమీషనర్, బాపట్ల వాసి వడాలశెట్టి నిర్మల్ కుమార్ నియమించబడ్డారు. కేంద్ర ప్రభుత్వ సర్వీస్ లో సీనియర్ , సిన్సియర్ ఆఫీసర్ గా పనిచేసిన నేపథ్యంలో వైసీపీ ప్రభుత్వంలో తాడేపల్లి మున్సిపల్ కమీషనర్ గా, కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక బాపట్ల మున్సిపల్ కమీషనర్ గా విధులు నిర్వహించారు. బదలీ పై అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ నియమించబడ్డారు. ఈ సందర్భంగా బాపట్ల పట్టణానికి చెందిన పలువురు అభినందనలు తెలిపారు.

# రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలు పరిష్కారం



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులు ద్వారా చాలా మేరకు గ్రామాల్లో భూ సమస్యలు పరిష్కరించబడ్డాయిని మండల తహసిల్దార్ వేమూరి ఆదిలక్ష్మి పేర్కొన్నారు. మండలంలోని పి.తక్కెళ్ళపాడు గ్రామంలో శనివారం జరిగిన రెవిన్యూ సదస్సులో ఆమె పాల్గొని ప్రసంగించారు. రెవెన్యూ సదస్సుకు రైతుల నుండి రెండు అర్జీలు వచ్చాయి. ఒకటి ఆన్లైన్లో సబ్ డివిజన్, మరొకటి పట్టాదారు పాస్ పుస్తకానికి సంబంధించి అర్జీ వచ్చినది. రీ సర్వే తదుపరి ఇటీవల తక్కెళ్ళపాడు గ్రామంలో రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఆయా సదస్సులో గ్రామానికి సంబంధించి రైతుల నుండి 31 దరఖాస్తులు వచ్చాయి. దీంతో నేటి రెవిన్యూ సదస్సుకు కేవలం రెండు అర్జీలు మాత్రమే రైతుల నుండి వచ్చాయి. ఈ కార్యక్రమంలో తక్కెళ్ళపాడు టిడిపి అధ్యక్షులు, మాజీ సర్పంచ్ నలుమోతు శ్రీనివాసరావు, మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు, వీఆర్వో షేక్ ముంతాజ్, పంచాయతీ కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు, సర్వేయర్ ఎం.బ్రహ్మయ్య, కంప్యూటర్ ఆపరేటర్ ఐ.నాగేశ్వరరావు, మండల రెవెన్యూ సదస్సుల ఎండోమెంట్ ఇంచార్జి మద్దినేని శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ బండారు లక్ష్మీనారాయణ, టిడిపి నాయకు లు ఈర్ల కమలహాసన్, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# పందిళ్లపల్లి జడ్పీ హైస్కూల్లో విపత్తులపై అవగాహన



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని బందలపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ నందు వివిఎన్. ప్రసన్న కుమార్ 10వ బెటాలియన్ ఎన్.డి.ఆర్.ఎఫ్.(నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్) ఆదేశాల మేరకు టీం కమాండర్ ఇనస్పెక్టర్ ముఖేష్ కుమార్ ఆధ్వర్యంలో ఒక టీం వచ్చి విద్యార్థినీ, విద్యార్థులకు విపత్తులు వచ్చినప్పుడు ఎలా ఎదుర్కోవాలో వివరించి విద్యార్థులతో ప్రదర్శన చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు, భూకంపాలు వచ్చినప్పుడు, వరదలు వచ్చినప్పుడు ఎలా ఎదుర్కొనలో వివరించి చూపించారు. సి.పి.ఆర్.(కార్డియో పలమనరీ రెసిశ్యురేషన్ అనగా ఛాతి కుదింపులతో కూడిన అత్యవసర చికిత్స) చేయు విధానం, స్కూల్ సేఫ్టీ గురించి కూడా చేసి చూపించారు. అలాగే పాఠశాలకు ప్రథమ చికిత్సకి సంబంధించిన కిట్టును అవగాహనను కల్పించే సి.డి ఒకటి, పెన్ డ్రైవ్ పాఠశాల ప్రధానోపాధ్యాయునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.డి. ఆర్.ఎఫ్. ఏ.యస్.ఐ. మద్దిలేటి, హెడ్ కానిస్టేబుల్ జగదీష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెడబలిమి. శేఖర రావు, స్కూల్ స్టూడెంట్స్ ఓల్డ్ సొసైటీ అధ్యక్షులు ఊటుకూరి శ్రీమన్నారా యణ, బండ్ల శ్రీను, బోయిన సుబ్బారావు, బుద్ధి మోహన్ రావు, ఉమ్మిటి. వేణుగోపాలరావు, గుంటూరు శివశంకర్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. చివరిగా విపత్తులకు సంబంధించి మంచి శిక్షణ ఇచ్చినందుకు ఆఫీసర్లను శాలువాతో సత్కరించి, యన్.డి.ఆర్.ఎఫ్ సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు.

## ఘనంగా లూయిస్ జయంతి



దర్శి, మేజర్‌న్యూస్: అంధుల ఆరాధ్య దైవమైన లూయిస్ బ్రెయిలీ జయంతి దినోత్సవంలో భాగంగా, స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని భవిత కేంద్రంలో, మానవత స్వచ్ఛంద సేవాసంస్థ చైర్మన్ దేవతి వరప్రసాదు ఇరువురు అంధ విద్యార్థులకు నూతన దుస్తులు బహుకరించి, వచ్చిన వారందరికీ యాపిల్ పండ్లను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సేవాసంస్థ కన్వీనర్ కపురం శ్రీనివాసరెడ్డి సంస్థ ఆశయాలను, లక్ష్యాలను సభలో సవివరంగా,అందరినీ ఆలోచింపజేసే విధంగా ప్రసంగించారు. ముఖ్య అతిథిగా ఎంపీడీఓ కృష్ణ మూర్తి, జీవీ రత్నం, ప్రేమ్ కుమార్, సుశీలమ్మ, భవిత కేంద్ర నిర్వాహకులు పాల్గొన్నారు.

## కోవిలంపాడులో రెవెన్యూ సదస్సు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రైతులకు సంభందించి భూసమస్యల పరిష్కారానికి రాష్ట్రప్రభుత్వం ప్రత్యేకంగా గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు ప్రజలు,రైతులు రెవెన్యూ సదస్సులను ఉపయోగించుకోవాలని మండల తహశీల్దార్ డి.మంజునాధరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కోవిలంపాడు గ్రామరెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ పరిధిలో రైతుల భూసమస్యలపై ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ రైతులకు ప్రజలకు సంభందించి భూసమస్యలకు శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం మీభూమి మీహక్కుగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు అదేవిధంగా రైతులు తమ సమస్యలకు సంభందించి సరైన పత్రాలు అందజేయాలని సక్రమంగా ఉన్న దరఖాస్తులు వెంటనే పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మంజునాధరెడ్డి,రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ నాయకులు రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# రైతులకు సబ్సిడీపై మినుములు, పెసలు ఇవ్వాలి

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలోని నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలో సాగుచేసిన వరి పంట ఆరుగాలం కష్టపడి భూములు బీడు భూములుగా మిగిలిపోకుండా రైతాంగం గ్రామం వదిలి వెళ్లలేకవేల రూపాయలు పెట్టుబడి పెట్టి సాగు చేయగా పెట్టిన పెట్టుబడికి చేసిన చాకిరికి తగినంత దిగుబడి రాక వచ్చిన దిగుబడికి గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు వలస పోలేక కేవలం తినటానికి తిండి గింజలు మాత్రమే వరి పంట సాగు చేసి నష్టాలపాలవుతున్న రైతులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని మండల రైతులు విద్యుత్ చేస్తున్నారు. ఈ ఏడాది వర్షాలు సకాలంలో కురిసి పంటలు సాగు చేసుకునేందుకు అవసరమైన నీరు శ్రీశైలం నాగార్జునసాగర్ జలాశయాలకు నిండుగా చేరినప్పటికీ పంటలు సాగు చేసుకునేందుకు నీరు మాత్రమే తప్ప పెట్టుబడికి తగిన సహాయ సహకారాలు ప్రభుత్వ అందించాలని రైతులు ఈ ప్రాంత అధికార పార్టీ నాయకులకు జిల్లా అధికారులకు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం జిల్లా అధికారులు రైతాంగాన్ని ఏ విధంగా ఆదుకుంటుందో వేచి చూడాల్సిందే మరి.

## వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం

దర్శి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కడియాల శివ పుట్టినరోజు సందర్భంగా దర్శి కురిచేడు రోడ్‌లోని శ్రీ షిరిడి సాయిబాబా వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం, పండ్లు మిఠాయి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం కల్లూరు సుబ్బు ఆధ్వర్యంలో మారెళ్ళ వెంకటేశ్వర్లు, మారం శ్రీనివాస్ రెడ్డిటిడిపి నాయకులు, ఆవుల సుబ్బారావు, సీనియర్ టిడిపి నాయకులు కాత్రేడి నవీన్ రెడ్డి, ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించని వాహనదారులకు జరిమానా

### ఎస్సై డాక్టర్ రాజామోహన్‌రావు



మార్కాపురం, మేజర్‌న్యూస్: ప్రధాన రహదారిపై హెల్మెట్ ధరించని వాహన దారులకు శనివారం ఉదయం మార్కాపురం రెండవ ఎస్ఐ డాక్టర్ ఎం.రాజ మోహన్ రావు పలు సూచనలు చేశారు. హెల్మెట్ ధరించని వాహనదారులకు జరిమానా విధించారు. హెల్మెట్ ధరిం చండి ప్రాణాలను కాపాడుకోండి అని కౌన్సిలింగ్ ఇచ్చారు. అనంతరం ఆటో డ్రైవర్లు యూనిఫామ్ ధరించనీ వారికి ఫైన్‌లు వేశారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ మౌలాలి, రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: బాపట్లలో జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ బాపట్ల మున్సిపల్ హై స్కూలు లో నిర్వహించారు.మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్లటూరు హైస్కూల్ కు చెందిన 8 వ తరగతికి చెందిన దున్న సురేష్ బాబు క్విజ్ పోటీలలో ప్రథమ స్థానం,సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే అరుణ కుమారి తెలిపారు.విజేతలకు సర్టిఫికె ట్స్,బహుమతులు అందజేశారు.శిక్షణ ఇచ్చినజి మురళీ మోహన్,సుధాకర్,వి శ్రీనివాస రావు,సుభాని ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్టేట్ బాబు, శివరామకృష్ణ ,రామా రావు,శైలజ, ఆశాలతా తదితరులు ఉన్నారు.

## జిల్లా సైన్స్ ఫెయిర్లో తృతీయ స్థానం సాధించిన సురేష్‌బాబు



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: భట్టిప్రోలు మండలం వెల్లటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి రోబో తయారీలో తృతీయ స్థానం సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే అరుణ కుమారి తెలిపారు.బాపట్ల లో జరిగిన కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం చేతుల మీదుగా సురేష్ బాబు షీల్డ్ ను మరియు సర్టిఫికె ట్ ను అందుకున్నాడని ఆమె తెలిపా రు.వెల్లటూరు పాఠశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో బహుమతి సాధించిన విద్యార్థినిని పాఠశాల ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు అభినందించారు.

## వైకాపా జిల్లా సెక్రటరీ కోటేశ్వరరావు



నగరం, మేజర్ న్యూస్ : రేపల్లె అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలోని నగరం మండలం, ఏలేటిపాలెం గ్రామానికి చెందిన నిజాంపట్నం కోటేశ్వరరావుకు వైఎస్సార్‌సీపీ జిల్లా పార్టీ కమిటీలో స్థానం లభించింది. జిల్లా పార్టీ కమిటీలో నిజాంపట్నం కోటేశ్వరరావు సెక్రటరీ ఆర్గనైజేషనల్ పదవిలో కొనసాగుతారు.



## ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం

### ప్రారంభించిన ఎంపీపీ, జడ్పీటిసి

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తాళ్లూరులో ప్రభుత్వ జూనియర్ కాలేజీలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఎంపీపీ తాడికొండ శ్రీనివాసరావు, జడ్పీటిసి మారం వెంకటరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ జడ్పీటిసి మాట్లాడుతూ విద్యా వ్యవస్థను రాజకీయాలకు దూరగా చూడాలని వారు తెలిపారు. విద్యార్థులు మధ్యాహ్న భోజన పథకాన్ని ఉపయోగించుకొని భవిష్యత్తులో మంచి విజయాలు సాధించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జి.సుబ్బయ్య, ఎంపీడీవో కే.సుందర రామయ్య, సర్పంచ్ చార్లెస్ సర్జన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



తాళ్లూరు,మేజర్‌న్యూస్: మండలంలోని బొద్దికూర పాడు గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ నందు 10వ తరగతి విద్యార్థులకు.బూచేపల్లి వెంకాయమ్మ సుబ్బారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ తరఫున ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్స్‌ను జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచే పల్లి వెంకాయమ్మ, దర్శి నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంద శ్యాంసన్, ఉప సర్పంచ్ పులి ప్రసాద్ రెడ్డి, ఎంపీటీసీ బాలకోటయ్య, పులి రామిరెడ్డి, పులి అంజి రెడ్డి పాల్గొన్నారు.

## హైందవ శంఖారావానికి బిజెపి నాయకులు ఘన స్వాగతం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: విజయవాడలో జరుగు హైందవ శంఖారావం విజయవంతం చేయాలని హైందవ శంఖారావంకు నంద్యాల నుంచి విజయ వాడ వెళుతూ మార్గమధ్యంలో గిద్దలూరులో నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు అభిరుచి మధుకు గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్, జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాం జనేయులు కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా బిజెవైయం ఉపాధ్యక్షులు నిమ్మ కాయల సుధాకర్, నంద్యాల టౌన్ జనరల్ సెక్రటరీ మధు, సుబ్బారెడ్డి, రమణ, వెంకట రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: 5వ తేదీ 33కెవి లైన్ షిఫ్టింగ్ వర్క్ జరుగును. కావున ఉదయం 8 .00 గంటల నుండి మధ్యాహ్నం 1.00గంటల వరకు మర్రిచెట్లపాలెమ్, ఆర్.ఎల్.పురం సబ్‌స్టేషన్ పరిది లోని ఇండస్ట్రీయల్‌కు అనగా బూదవాడ మరియు ఆర్‌ఎల్.పురం పరిశ్రమలకు విద్యుత్ అంతరాయం కలుగును. పులికొండ మైలవరం బూసరపల్లి చిన రావిపాడు బూదవాడ, మర్రిచెట్లపాలెం గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగును. కావున వినియోగ దారులు గమనించి సహకరించాలని చీమకుర్తి, విద్యుత్ శాఖ డీఈఈ ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రతి ఒక్కరూ ఆదరిస్తున్న దినపత్రిక 'సూర్య'

### నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణలో చీమకుర్తి సిఐ సుబ్బారావు




చీమకుర్తి, మేజర్‌న్యూస్: నీది కాదు... నాది కాదు... అందరిదీ..సూర్య దినపత్రిక అని చీమకుర్తి సీఐ ఎం. సుబ్బారావు కొనియాడారు. చీమకుర్తి పోలీస్ స్టేషన్లో నేటి దినపత్రిక "సూర్య" 2025 క్యాలెండర్ ను చీమకుర్తి సీఐ ఎం సుబ్బారావు ఆవిష్క రించి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వార్తల రూపంలో ప్రజలకు అవగాహన, చైతన్య పరచడంలో "సూర్య" దినపత్రిక ముందుందని, సమాజంలో పత్రికల పాత్ర కీలకమైంద న్నారు, సంచలన కథనాలు సమాజాన్ని చైతన్యపరిచే కథనాలు ఎన్నో ప్రచు రిస్తూ సూర్య దినపత్రిక ముందు ఉందన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఎప్ప టికప్పుడు వార్తలు ప్రచు రిస్తూ పాఠకుల ఆదర భిమానాలు పొందిన ఏకైక పత్రిక సూర్య అని కొని యాడారు. ఈ కార్య క్రమంలో టిడిపి సీనియర్ నాయకులు, మాజీ నీటి సంఘం అధ్యక్షులు కాట్రగడ్డ రమణయ్య, చీమకుర్తి సూర్య సీనియర్ రిపోర్టర్ ఎన్.వి.రమణారావు తదితరులు పాల్గొన్నారు.

# పీపుల్స్ యాక్షన్ ఫోరం ఇండియా చేయూత



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని లక్ష్మక్క పల్లి గ్రామం చాగలమర్రి రవీంద్ర అకాల మరణంతో ఐదుగురు ఆడపిల్లలు దిక్కులేనివారయ్యారు. తండ్రి అనారోగ్యంతో ఇల్లు గడవనప్పుడు పెద్ద కుమార్తె 13సం. రెండవ కుమార్తె 11సం. చదువు మధ్యలో ఆపి కూలీలుగా మారారు. వీరి తల్లి శారీరక బలహీనురాలు. ఆమె ఆరోగ్యం అంతంత మాత్రమే. కుటుంబ భారమంత ఆడపిల్లలపై పడింది. కనుక ప్రభుత్వం అన్నివిధాలుగా ఆదుకొని ఐదుగురు ఆడపిల్లలు చదువుకునేదుకు సహకరించాలని కోరుతున్నాము. వీరి పరిస్థితిని గమనించిన పీపుల్స్‌యాక్షన్ ఫోరం ఇండియా ఆ కుటుంబానికి అండగా నిలబడింది. ఇప్పటివరకు రూ.33వేలు ఆర్థిక సహకారం అందించింది. ఆర్థిక సహాయం చేసిన ప్రతి ఒక్కరికి రవీంద్ర కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించిన ఎంఈఓ



పెద్దారవీడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన పెద్దారవీడులో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కార్యక్రమాన్ని ఎంఈఓ పి.శ్రీనివాసరావు, సుబ్రహ్మణ్యం, కళాశాల ప్రిన్సిపాల్ కెవి సుబ్బారెడ్డి, మండల టిడిపి మాజీ అధ్యక్షులు గొట్టం శ్రీనివాస్ రెడ్డిలు ప్రారంభించారు. ప్రిన్సిపాల్ సుబ్బారెడ్డి మాట్లా డుతూ మధ్యాహ్న భోజన పథకం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థిని విద్యార్థులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని ఆయన తెలిపారు. ఎంఈఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ కళాశాలకు మా వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని ఆయన తెలిపారు. గొట్టం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాల కొరకు ఎర్రగొండపాలెం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు మరియు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మా గుంట శ్రీనివాస్ రెడ్డి సహకారంతో కళాశాల కావలసిన సౌకర్యాలను మంజూరు చేయడానికి కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దావిడ మాజీ ఎంపీపీ చంద్రగుంట్ల నాగేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి గుమ్మా గంగరాజు, పెద్దారవీడు ఎంపీటీసీ గొట్టం వేణుగోపాల్ రెడ్డి, నాయకులు ఇండ్ల రామకృష్ణారెడ్డి, జి.రామనారా యణరెడ్డి, గొట్టం రామకృష్ణారెడ్డి, గొట్టం వెంకటరెడ్డి, తిరుమలరెడ్డి చిన్న వెంకటరెడ్డి, మూడమంచు ఆవు లక్క, చెన్నబోయిన చంద్ర శేఖర్, బొమ్మల పోయిన శివయ్య, వి.జయరావు, తదితరులు పాల్గొన్నారు.



## చీరాలలో నాగుపాము హల్‌చల్

చీరాల, మేజర్‌న్యూస్: మండలంలోని ఈపురు పాలెంలో ఓ నాగుపాము హల్ చల్ చేసింది. ఓ ఇంటి పెరటిలోని తులసి చెట్టుపై గోల్డ్ రంగుల్లో గల రెండు అడుగులు గల ఓ పాము ఇంటి యజమాని గోలి సులోచనకు తారసపడింది. దీంతో ఆమె చుట్టుపక్కల వారికి తెలియజేయడంతో అక్కడకి చేరుకున్న మహి ళలు ఆ పామును శ్వేతనాగుగా భావించి పసుపు కుంకుమలు చల్లి పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహి స్తున్నారు. చీరాల చుట్టుపక్కల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఆ ప్రాంతానికి చేరుకొని శ్వేతనాగుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహి స్తున్నారు.

## అంధులకు సాయంగా క్విస్ ఎన్‌సిసి విద్యార్థులు

ఒంగోలు, మేజర్‌న్యూస్: అంధులు చదువుకునే విధంగా బ్రెయిలీ లిపిని ఆవిష్కరించిన లూయిస్ బ్రెయిలి జయంతిని పురస్కరించుకుని ఒంగోలులోని కలెక్టర్ ఆఫీస్‌లో శనివారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్ కార్యాలయంలోని స్పందన హాలులో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఒంగోలు నగరానికి చెందిన అంధులు కార్యక్రమంలో పాల్గొనగా వారికి క్విస్ కాలేజికి చెందిన ఎన్ సీసీ క్యాడెట్లు సాయం చేశారు. వారిని స్పందన హాలుకి తీసుకు రావడం, వారికి కావాల్సినవన్నీ అందించడం, తిరిగి తీసుకెళ్లడం లాంటివి చేసి సాయంగా నిలబడ్డారు. ఈ సందర్భంగా వారికి సాయంగా నిలబడిన క్విస్ కళాశాల ఎన్ సీసీ క్యాడెట్లను జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ అభినందించారు. ఇలాంటి మంచి కార్యక్రమాల్లో పాల్గొని అందరికీ మంచి చేయాలని ఆయన తెలిపారు.





## వికలాంగ విద్యార్థిని విద్యార్థులకు డాక్టర్ జి.కె చేయూత

గిద్దలూరు, మేజర్‌న్యూస్: స్థానిక స్ఫూర్తి ఎడ్యుకేషనల్ విద్యార్థినీ, విద్యార్థుల పాఠశాల యందు గిద్దలూరుకు చెందిన కంటి వైద్య నిపుణులు, ప్రకాశం జిల్లా లాన్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ జి.కే.మోహన్‌రెడ్డి జన్మదిన సందర్భంగా వికలాంగుల విద్యార్థిని, విద్యార్థులకు పండ్లు వారి ఆహారానికి సంబంధించి నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరికి అనారోగ్య సమస్యలు కలిగినప్పుడు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్సలు నిర్వహించడం జరుగు తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్య నిపుణులు డాక్టర్ జి.సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ ఇదే విధంగా సమాజంలోని వ్యక్తులు తమకు వీలైనంత వరకు సహాయము చేయాలని కోరారు. పాఠశాల ప్రిన్సిపల్ ఈ.గోపాల్‌రెడ్డి, ఆసుపత్రి వైద్య సిబ్బంది, పీరయ్య, లింగేష్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ముళ్ల పాడులోని గంజి వీరభద్రయ్య ఉన్నతపాఠశాలలో పనిచేస్తున్న సుజాతను సావిత్రి బాయి జయంతిని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయుల దినోత్స వం సందర్భంగా ప్రథమ స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పౌండేషన్ వారు ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బియస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు నరసింహారెడ్డి చిత్రపటం, శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రదానోపాధ్యాయురాలు కొండా లక్ష్మీ దేవి పాల్గొని మాట్లాడుతూ సావిత్రి బాయి పూలేను విద్యార్థునులు ఆదర్శంగా తీసుకొని సమాజాశ్రేయేస్సు కు పాటుపడాలని కోరారు. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కోడిపందేలు, పేకాట ఆడితే కఠిన చర్యలు తప్పవు: సిఐ



చీమకుర్తి, మేజర్‌న్యూస్: సంక్రాంతి రోజులలో సాంప్ర దాయ క్రీడలు అనే పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని చీమకుర్తి సీఐ ఎం సుబ్బారావు హెచ్చరించారు. కోడి పందాలు, పేకాట నిర్వా కులపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ సుబ్బారావు హెచ్చరించారు. జూదం అనే వ్యసనం ప్రజల యొక్క జీవితాలను నాశనం చేస్తుందన్నారు. అసాంఘిక కార్యకలాపా లలో పాల్గొనే వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించమన్నారు. కోడి పందేలు నిర్వహించినా, పందేల నిర్వాహణకు స్థలం, భూములు ఇచ్చిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. యువకులు జూదం అనే వ్యసనానికి బానిసలై తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు అన్నారు. ఎక్కడైనా కోడిపందాలు, జూదం పాడిన చీమకుర్తి పోలీస్ స్టేషన్ కు సమాచారం తెలియజేయాలన్నారు.. సమాచారం అందించిన వివరాలు గోప్యంగా ఉంచుతామని సి.ఐ. తెలిపారు.. చీమకుర్తి సి.ఐ. ఎం. సుబ్బారావు సెల్ నెంబర్..9121102131..

# చంద్రబాబుతోనే అన్ని వర్గాల అభివృద్ధి: గొట్టిపాటి



సంతమాగులూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని అన్ని వర్గాల అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. స్థానిక సంతమాగులూరు మండల కాంప్లెక్స్ భవనంలో జరిగిన ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన ప్రసంగించారు. అంతకుముందు సంతమాగులూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'డొక్కా సీతమ్మ' మధ్యాహ్న పథకాన్ని ఆయన ప్రారంభించారు. కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులకు చదువుకునేందుకు మరికొంత సమయం వెసులుబాటు దొరుకుతుందని తెలిపారు. అనంతరం మండల కాంప్లెక్స్ ఆవరణలో జరిగిన గ్రీవెన్స్ సెల్ కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వాన్ని చేరువ చేయడం కోసం ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసి భూ సంబంధిత సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులు ఉపయోగపడుతున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ వస్తున్నామని ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. విద్యుత్ శాఖలో పలు సంస్కరణలు చేపట్టిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి చెందుతుందన్నారు. విద్యుత్ శాఖలో ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ ద్వారా ఇటీవల ప్రభుత్వం 10 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించడం ద్వారా 7.5 లక్షల మందికి ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. ప్రాంగణంలో అర్జీలు ఇచ్చేందుకు వచ్చిన ప్రజల నుంచి అర్జీలను మంత్రి గొట్టిపాటి స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కె.రవిబాబు ఎంపీపీ ఏనుబర్ల యలమంద, బాపట్ల పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి తేలప్రోలు రమేష్ బాబు, చేవూరి వాసు రెడ్డి, బాపట్ల పార్లమెంట్ మహిళ కార్యనిర్వాహక కార్యదర్శి నాగుబోతు సుజాత, మండల టిడిపి మహిళ అధ్యక్షురాలు కొనికి గోవిందమ్మ, గాడిపత్రి వెంకటరావు, కంచేటి మురళి, అధికారులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి మధ్యాహ్నం భోజనం తోడ్పాటు

## రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్



రేపల్లే, మేజర్‌న్యూస్: పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి మధ్యాహ్న భోజన పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంను జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని మాట్లాడుతు విద్యతోనే పేద విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకుని అభివృద్ధి చెందవచ్చన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకునే పేద విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఆరోగ్యకరమైన భోజనం అందించాలనే ఉద్దేశ్యంతో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకం ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో డ్రాప్ అవుట్స్‌ను అరికట్టడంతో పాటు విద్యార్థుల మంచి భవిష్యత్తుకు బాటలు వేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సక్రమంగా లేకపోయినా సంక్షేమ పథకాల అమలు రాష్ట్ర అభివృద్ధి యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పనకు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి పాలన చేస్తున్నారని తెలిపారు. కలెక్టర్ వెంకట మురళి మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో 1971 మంది ఇంటర్ విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో చదువుతున్నట్లు చెప్పారు. వీరిలో 744 మంది బాలురు కాగా బాలికలు 1200 పైగా ఉన్నారని తెలిపారు. జిల్లాలో వివిధ డిపార్ట్మెంట్ల కింద పనిచేస్తున్న రెసిడెన్షియల్ స్కూల్స్, హాస్టల్ రిపేర్ల కొరకు ప్రభుత్వం రూ.3 కోట్లు మంజూరు చేసిందని చెప్పారు. అయితే జనరల్ ఫండ్ నుండి మరో రెండు కోట్ల రూపాయలను అభివృద్ధి పనులకు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకాన్ని ప్రారంభించి విద్యార్థులతో పాటు కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రామలక్ష్మి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కృష్ణకుమారి, తహసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్మన్ కట్ట మంగ, వైస్ చైర్మన్ తూనుగుంట్ల కాశీ విశ్వనాథ గుప్తా, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యతో పాటు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ: ఎమ్మెల్యే జనార్ధన్



ఒంగోలు, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం ప్రభుత్వ విద్యకు పెద్దపీట వేసిందని, మెరుగైన విద్యతో పాటు విద్యార్థుల ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ తెలిపారు. ఒంగోలులోని పివీఆర్ క్యాంపస్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ రాష్ట్రంలో గత అయిదేళ్ల అస్తవ్యస్త పాలనలో దెబ్బతిన్న ఇంటర్మీడియట్ విద్యను బలోపేతం చేసేందుకు విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ నిర్మాణాత్మక చర్యలకు శ్రీకారం చుట్టారన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థుల హాజరు శాతం, ఫలితాల మెరుగుదలకు చర్యలు చేపట్టిందని తెలిపారు. ఇంటర్మీడియట్ విద్యార్థుల మధ్యాహ్న భోజనం అమలుకు ఈ ఏడాది రూ.27.39 కోట్లు, వచ్చే విద్యాసంవత్సరంలో రూ.85.84 కోట్లు ఖర్చుచేయనున్నారని తెలిపారు. మధ్యాహ్నం భోజనం పథకం ద్వారా విద్యార్థులకు మరింత పురోగతి సాధించేందుకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ప్రభుత్వంలో విద్యకు పెద్దపీట: గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: పరిపాలన దక్షుడైనా ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో ప్రజల ప్రభుత్వం నడుస్తుందని, కూటమి ప్రభుత్వం హయాంలో విద్యకు పెద్దపీట వేసి సంచలనాత్మక సంస్కరణలు ప్రవేశ పెట్టడం జరిగిందని దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. దర్శిలోని జూనియర్ కాలేజ్‌లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఆమె ప్రారంభించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర అభివృద్ధి పట్ల పట్టుదల గలిగిన డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ పరిపాలనా సారథ్యంలో నేడు ప్రజల ప్రభుత్వం నడుస్తుందన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో విద్యకు పెద్దపీట వేస్తూ మంత్రి నారా లోకేష్‌బాబు సంచలనాత్మక సంస్కరణలు తెచ్చారని చెప్పారు. అందులో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివే ఇంటర్ విద్యార్థులకు నేటి నుంచి మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. నిత్యాన్నదాత, స్ఫూర్తిప్రదాత డొక్కా సీతమ్మ పేరుతో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపారావు, ప్రిన్సిపాల్ ఎస్.వి.సుబ్బారావు, షేక్ కాలేషా, యం.ఈ.ఒ రమాదేవి, వైస్ చైర్మన్ స్టీఫెన్ దర్శి జూనియర్ కళాశా విద్యార్థిని, విద్యార్థులు, దర్శి నియోజకవర్గంలోని వివిద హోదాల్లో ఉన్న నాయకులు పాల్గొన్నారు.





# గోవింద నామస్మరణతో మార్మోగిన చీమకుర్తి

చీమకుర్తి, మేజరన్యూస్: చీమకుర్తి పట్టణం గోవింద నామస్మరణతో మార్మోగింది. శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి వారి 20వ నగరోత్సవం వైభవంగా జరిగింది. 720 కలశాలతో మహిళలు సాక్షి రామలింగేశ్వరస్వామి వారి గుడి పక్కన శ్రీకృష్ణమందిరం నుంచి శ్రీవారు గరుడ వాహనంతో భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా శ్రీహరిహర క్షేత్రానికి తరలివచ్చారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శిద్ధా రాఘవరావు సతీమణి లక్ష్మీ పద్మావతి, ఏఎంసీ మాజీ చైర్మన్ మారం వెంకారెడ్డి, చలవాది బదరి నారాయణ, కందిమల్ల గంగాధర్, గోవింద స్వాములు భక్తులు పాల్గొన్నారు.

# 'పల్లె పండుగ' పనులను వేగంగా పూర్తి చేయాలి: కలెక్టర్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : 'పల్లెపండుగ'లో భాగంగా చేపట్టిన రోడ్ల నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. ఈ పనుల పురోగతిపై శనివారం ప్రకాశం



భవనంలో సంబంధిత అధికారులతో ఆమె సమీక్షించారు. చేసిన పనులకు బిల్లులను ప్రభుత్వం తక్షణమే చెల్లిస్తున్నందున పనులను ముమ్మరం చేసి బిల్లులను అప్లోడ్ చేయాలని చెప్పారు. జిల్లాకు కేటాయించిన పనులు, వాటి పురోగతిపై నియోజకవర్గాల వారీగా ఆమె ఆరా తీశారు. ఒంగోలు, సంతనూతలపాడు, దర్శి, మార్కాపురం, గిద్దలూరు నియోజకవర్గాలలో ఈ రోడ్ల నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్న అధికారులు మరింత దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డ్వామా పి.డి జోసఫ్ కుమార్, పంచాయతీ రాజ్ ఎస్.ఈ (ఇన్చార్జ్) జి.బ్రహ్మయ్య, పంచాయతీరాజ్ ఈ.ఈ, డి.ఈ.ఈలు, ఏ.ఈ.ఈలు పాల్గొన్నారు.

# అయిదో రోజు కొనసాగిన దేహదారుఢ్య పరీక్షలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : మెరిట్ ఆధారంగా పూర్తి పారదర్శకంగా నియామక ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని, దళారీలు మాటలు నమ్మి ఎవరూ మోసపోవద్దని ఎస్పీ ఏఆర్ దామోదర్ సూచించారు. పోలీస్ నియామక ప్రక్రియలో భాగంగా మహిళా కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన జిల్లాలోని అభ్యర్థులకు శనివారం ఉదయం 5 గంటల నుంచి ఒంగోలు పోలీసు కవాతు మైదానంలో దేహదారుఢ్య పరీక్షలు (పీఎంటీ, పీఈటీ) నిర్వహించారు. 455 మంది మహిళా అభ్యర్థులకు గాను 221 మంది హాజరవగా, 114 మంది తదుపరి రాత పరీక్షకు అర్హత సాధించారు. అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్‌బాబు, పిటిసి డిఎస్పీ మాధవరెడ్డి, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరరావు, పిటిసి డిఎస్పీ లక్ష్మణ్‌కుమార్, డీపీఓ ఏవో రామ్మోహన్‌రావు, ఐటి కోర్ సీఐ వి.సూర్యనారాయణ, ఆర్‌ఐలు, డీపీఓ సిబ్బంది, మెడికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభోత్సవ సభ



బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం ప్రారంభోత్సవ కార్యక్రమం ఎస్ ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల లో శనివారము ప్రారంభించారు. సభలో ముఖ్య అతిథులుగా బాపట్ల జిల్లా ఎంఈఓ లు నిరంజన్, ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం ఆవశ్యకత, పౌష్టికాహార విలువలు వాటి ప్రాధాన్యత గురించి వివరించారు. కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం వలన పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమైనదని పేర్కొన్నారు. డాక్టర్ పి సి సాయిబాబు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం ఆవశ్యకత పేద విద్యార్థులకు ఉపయోగాల గురించి వివరించారు. ప్రిన్సిపల్ జి. దుర్గాప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థినుల అభివృద్ధికి పౌష్టికాహారం ఎంతో ఉపయోగకరమని అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి. రమాదేవి, సతీష్. టీచింగ్, నాన్ టీచింగ్, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## వివేకానందకాలనీ పార్క్‌పై ప్రత్యేక శ్రద్ధ



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని వివేకానంద కాలనీలో శనివారం మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి పర్యటించారు.కాలనీలోని పార్క్ ను సందర్శించి పార్క్ సుందరీకరణకు అవసరమైన మొక్కలు నాటేందుకు, వాకింగ్ ట్రాక్ పూర్తి చేయడానికి, సీనియర్ సిటిజన్స్ విరామంగా కూర్చొని సమయం గడిపేందుకు అవసరమైన నిర్మాణాలను, కాలనీలో జరుగుతున్న మంచి నీటి పైపుల లీకేజీలు, తదితర అభివృద్ధి పనులను పరిశీలించి సంబంధిత అధికారులను అక్కడికక్కడే ఫోన్ చేసి పిలిపించి తగు సలహాలు సూచనలు ఇచ్చి సంబంధిత అభివృద్ధి పనులన్నీ త్వరితగతిన పూర్తి చేసేలా ఆదేశాలను జారీ చేశారు. ఈ సందర్భంగా వివేకానంద కాలనీ ప్రెసిడెంట్ కె ఆర్ కె. ప్రసాద్, కమీషనర్ ని కలిసి పార్క్ లో జరుగుతున్న అభివృద్ధి చర్యల పట్ల కాలనీ పరిశుభ్రత కొరకై తీసుకుంటున్న చర్యల పట్ల సంతృప్తిని వ్యక్తం చేసి ధన్యవాదాలు తెలియచేసి వారిని కొనియాడారు.

## లూయి బ్రెయిలీ జన్మదిన వేడుకలు



అద్దంకి, మేజర్‌న్యూస్: స్థానిక భవిత కేంద్రంలో లూయి బ్రెయిలీ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఇన్ ఛార్జ్ ప్రధానోపాధ్యాయురాలు యం.వేదవతి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖాధికారి భూదాటి సుధాకరరావు పాల్గొని లూయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కేక్ కట్ చేసి పంచి పెట్టారు. ప్రతి ఒక్కరూ ఆయన్ను ఆదర్శంగా తీసుకోవాలని, ఇక్కడ పనిచేసే ఉపాధ్యా యులు అంకితభావంతో పనిచేస్తారని తెలియజేశారు. అనంతరం యస్.సి, యస్.టి, బి.సి, మైనార్టీస్ ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు జ్యోతి రమేష్ బాబు సమకూర్చినటువంటి నోటు పుస్తకాలు, పెన్నులు, స్వీట్లను భవిత కేంద్రంలోని విద్యార్థులతో పాటు సత్రంబడి పాఠశాలలోని విద్యార్థులందరికీ పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక అధ్యక్షులు రమేష్ బాబు, ఐ.ఈ. ఆర్టీ.ఉపాధ్యాయులు కొంగల శ్రీనివాసు, పాలపర్తి యోనా, సత్రంబడి పాఠశాల ఉపాధ్యాయులు ధనలక్ష్మి, అన్నపూర్ణ, జి.కొండమ్మ, సువర్చల, షేక్ మస్తాన్ వలి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ అంధుల దినోత్సవం



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం మండల కేంద్రంలో పిట్ల సేవా సంస్థ అధ్యక్షుడు పిట్ల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నర్రా కొండలరావును సన్మానించిన బావపురి దివ్యాంగుల సమితి. అందత్వ ప్రపంచ గోడలను కూల్చేసిన ఘనుడు లూయిస్ బ్రెయిలీ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రపంచ అంధుల దినోత్సవం సందర్భంగా బుద్ధం గ్రామంలోని నర్రా కొండలరావు సన్మానించామని తెలిపారు గోగన. ఈ సందర్భంగా గోగన మాట్లాడుతూ అంధుల భవిష్యత్తు పూర్తిగా మార్చేసే తన ఆవిష్కరణతో వారికి ఒక ఆశాకిరణంలా నిలిచాడు ఫ్రెంచ్ విద్యావేత్త ఆవిష్కర్త అయినా లూయిస్ బ్రెయిలీ. సర్వేంద్రియానాం నయనం ప్రధానం అన్న సామెత అందరికీ తెలిసిందే. ఇంద్రియాలన్నింటిలోనూ కళ్ళు చాలా ముఖ్యమైనవి అని. మనిషి తన జ్ఞానంలో 80 శాతందాకా కళ్ల ద్వారా చూసి నేర్చుకోవటంవల్లనే పొందుతాడు. కంటి చూపున్నవారు కళ్ళతో చూసి, చదివి విద్యావంతులై జీవితంలో స్థిర పడతారు. మరి రోజువారీ జీవితంలోనే ఎన్నో ఇబ్బందులు పడే అంధులెలా చదువుతారు? చదవాలనే తపన వాళ్ళలో ఉన్నా కూడా వారికున్న వైకల్యమే వారిని వెక్కిరిస్తుంది. చీకటికి అక్షరాలతో చూపును ఇచ్చి ప్రపంచంలో ఉన్న అంధుల జీవితాలలో వెలుగులు నింపిన లూయిస్ బ్రెయిలీ స్ఫూర్తితో బుద్ధం పంచాయితీలో వాటర్ ట్యాంక్ సంరక్షణ తాత్కాలిక ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్న నర్రా కొండలరావు ను ఆదర్శంగా తీసుకొని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కంది వెంకటరెడ్డి, కుంచాల కోటిరెడ్డి, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీ ఆటల్లో సత్తాచాటిన బిఇసి విద్యార్థులు




బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు వి వి ఐ టి కళాశాల, ఆర్ వి ఆర్ %డ% జె సి ఇంజనీరింగ్ కళాశాల లు నిర్వహించిన వివా, కొలోరిడో ఫెస్టిల లో అత్యంత ప్రతిభను కనబరిచి వివిధ పోటీలలో గెలుపొంది బహుమతులు సాధించారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులను బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ , ప్రిన్సిపాల్ డాక్టర్ నజీర్ షేక్ , అధ్యాపకులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యతో పాటు సృజనాత్మకతను పెంపొందించే ఇటువంటి పోటీలలో విద్యార్థులు రాణించటం సంతోషంగా ఉందన్నారు. సెక్రటరీ మానం నాగేశ్వరరావు మాట్లాడుతూ కల్చరల్ ,లిటరరీ అండ్ స్పోర్ట్స్ విభాగాలలో విద్యార్థులకు కావలసిన అన్ని సదుపాయాలను కల్పిస్తున్నామని తెలిపారు. ఆర్ వి ఆర్ %డ% జెసి కాలేజీ ఫెస్ట్ లో కల్చరల్ ఈవెంట్స్ నందు 30 మంది లిటరరీ ఈవెంట్స్ నందు ఆరు మంది మొదటి, ద్వితీయ బహుమతులు గెలుపొందారు. వివిఐటి కాలేజీ ఫెస్టులో కల్చరల్ ఈవెంట్స్ నందు 21 మంది లిటరరీ ఈవెంట్స్ నందు 15 మంది విద్యార్థులు మొదటి ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుపొందారు. స్పోర్ట్స్ విభాగంలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఇంటర్ కాలేజ్ టోర్నమెంట్లో వాలీబాల్ మెన్ విభాగంలో ద్వితీయ బహుమతి, టేబుల్ టెన్నిస్ మెన్, వుమెన్ విభాగాలలో ద్వితీయ బహుమతి, చదరంగం విభాగంలో మెన్, ఉమెన్ కు ద్వితీయ బహుమతి, బ్యాడ్మింటన్ మెన్ విభాగంలో తృతీయ బహుమతి గెలుపొందారు. ఆర్ వి ఆర్, జెసి కాలేజ్, వి వి ఐ టి కాలేజీ వారు జరిపిన ఫెస్ట్ నందు వాలీబాల్ మెన్ విభాగంలో మొదటి బహుమతి ,చెస్ ఉమెన్ విభాగంలో మొదటి బహుమతి, టేబుల్ టెన్నిస్ మెన్ విభాగంలో తృతీయ బహుమతి గెలుపొందారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ జాయింట్ సెక్రెటరీ దొడ్డపనేని వెంకయ్య చౌదరి,కళాశాల డీన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రొ.డి.నిరంజన్ బాబు, ఫిజికల్ డైరెక్టర్ మల్లికార్జున రావు , వైస్ ప్రిన్సిపాల్ డా.ఎస్ రవికుమార్, హెచ్ ఓ డి ఇంగ్లీష్ పి వి నాగమల్లేశ్వరరావు , వీరయ్య ,డా. కే రాజేంద్ర మరియు అధ్యాపకులు పాల్గొని అభినందించారు.

# రోటరీ ఆధ్వర్యంలో మోడల్ టెస్ట్ పేపర్స్ పంపిణీ



అద్దంకి, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి ఆధ్వర్యంలో ఈరోజు రోటరీ పూర్వ అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసరావు మనుమరాలు సాత్విక 13 వ పుట్టినరోజు సందర్భంగా, వారి సౌజన్యంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో పదవతరగతి విద్యార్థులకు మోడల్ టెస్ట్ పేపర్ బుక్స్ పంపిణీ కార్యక్రమం శనివారం జరిగినది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, విద్యార్థినులు బాగా కష్టపడి చదివి లక్ష్యం సాధించాలని పేర్కొన్నారు. రోటరీ సంస్థ గతంలో కూడా తమ పాఠశాలకు సహాయం చేశారని, ఇపుడు మోడల్ పేపర్ బుక్స్ ఇచ్చినందుకు ప్రిన్సిపాల్ దుర్గా గాయత్రి రోటరీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం అనంతరం సందిరెడ్డి శ్రీనివాసరావుని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, కార్యదర్శి చుండూరి మురళీ సుధాకరరావు, షేక్ మహమ్మద్ రఫీ, సందిరెడ్డి శ్రీనివాసరావు, పసుపులేటి ఆంజనేయులు, ప్రిన్సిపాల్ దుర్గా గాయత్రి, న్యాయవాది గృహలక్ష్మి, తాళ్లూరి బాబురావు, గుంజి హనుమంతరావు, పాఠశాల ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

# యుటిఎఫ్ రాష్ట్ర మహాసభలకు తరలివెళ్లిన ఉపాధ్యాయులు



అద్దంకి, మేజర్‌న్యూస్: కాకినాడలో జరుగుతున్న యుటిఎఫ్ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలకు అద్దంకి యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వాహనాలలో అద్దంకి ప్రాంతం నుండి భారీగా ఉపాధ్యాయులు తరలి వెళ్లారు. ఈ వాహనాలను జిల్లా నాయకులు జె బాబురావు, బి చంద్రశేఖర్ లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు సోమేపల్లి హనుమంతరావు మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధిక సభ్యత్వం కలిగిన ఉపాధ్యాయ యూనియన్ యుటిఎఫ్ అని చెప్పారు. బాబురావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల హక్కుల సాధనలో యుటిఎఫ్ ఎప్పుడూ ముందంజలో ఉంటుందని పేర్కొన్నారు. సిపిఎస్ రద్దు కోసం కృషి పోరాటాలు చేస్తున్నామని తప్పకుండా సిపిఎస్ రద్దు కూడా యుటిఎఫ్ ద్వారా సాధ్యమని పేర్కొన్నారు. ఈ సభలకు రాష్ట్ర ముఖ్య మంత్రి, ఉప ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి సమావేశాలకు హాజరు అవుతున్నారని, కావున ఉపాధ్యా యులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలనీ కోరారు. యుటిఎఫ్ అద్దంకి మండల అధ్యక్షులు రామారావు మాట్లాడుతూ విద్యా సమస్య పరిష్కారం లో యుటిఎఫ్ ప్రధాన పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రధాన కార్యదర్శి బి.పూర్ణచంద్రరావు మాట్లాడు తూ కేవలం హక్కులు మాత్రమే కాకుండా సామాజిక బాధ్యత కలిగిన సంఘం యుటిఎఫ్ అని 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్నందున ఈ మహాసభలు లో అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి.రామాంజనే యులు, రాజశేఖర్, గంగాధర్, కేశవరావు, హనుమంతరావు, కోటి, ఆంజనేయులు, శ్రీను, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## హైందవ శంఖారావానికి తరలిరావాలి



బాపట్ల, మేజర్‌న్యూస్: నేడు విజయవాడ కేసరిపల్లి వద్ద నిర్వహిస్తున్న హైందవ శంఖారావం మహా సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని బిజెపి మాజీ బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి జి.వి.ఎల్.మోహన్ గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం బాపట్లలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ షుమారు 7 లక్షల మంది పాల్గొనే ఈ మహా బహిరంగ సభకు బాపట్ల జిల్లా నుంచి 300 వందల బస్సులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.దానిలో భాగంగా బాపట్ల అసెంబ్లీ నుంచి 80 బస్సులు సిద్ధంగా ఉన్నాయన్నారు. ప్రజలకు అల్పాహారం తో పాటు భోజన సౌకర్యం ఉందన్నారు.ఆదివారం ఉదయం 8 గంటలకు ఆయా ప్రాంతాల నుండి బస్సులు బయలు దేరి వెళతాయని అన్నారు. ఈ మహా సభకు విశ్వ హిందూ పరిషత్ నాయకులు, అయోధ్య రామ మందిర కమిటీ సభ్యులు పాల్గొంటారని చెప్పారు. ఈ సమావేశంలో ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షులు కొక్కిలిగడ్డ శ్రీనివాస్ రాజు, అర్ ఎస్ ఎస్ .వల్లూరి భావన్నారాయణ,అద్దంకి భవాని శంకర్,వీ హెచ్.పీ జిల్లా అద్యక్షులు జ్ఞాన ప్రతాప్, జిల్లా కార్యదర్శి శివన్నారాయణ, నియోజకవర్గ కన్వీనర్ కే.మణి యాదవ్, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ ఏ.టీ.నటరాజన్, ఓ బీ సి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు జీ.అంకమ్మ,హ్యూమన్ రైట్స్ కమిషన్ ఆఫ్ ఇండియా స్టేట్ యాక్టివ్ మెంబర్ ఏం.రాం ప్రసాద్, పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉత్తర్వులపై హర్షం

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఉత్తర్వుల నిర్ణయానికి కళామిత్రమండలి, నరసం, నాగభైరవ సంస్థల హర్షం అన్ని ప్రభుత్వ ఉత్తర ప్రత్యుత్తరాలు, ఉత్తర్వులూ ఇకనుండీ తెలుగులో కూడా ఇచ్చేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయిస్తూ ఆదేశాలివ్వటం పట్ల కళామిత్రమండలి (తెలుగు లోగిలి) జాతీయ సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ నూనె అంకమ్మరావు, సింహాద్రి జ్యోతిర్మయి, నరసం (నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం) రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు తేళ్ళ అరుణ, నాగభైరవ సాహిత్య పీఠం అధ్యక్షులు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణలు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. శ్రీ కృష్ణ దేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సమితి అధ్యక్షులు కుర్రా ప్రసాద్ బాబు, ప్రముఖ కవి యు.వి.రత్నం, కళాకారుల పక్షాన మిడసల మల్లికార్జున రావు, డాక్టర్ సంతవేలూరి కోటేశ్వర రావు,కనమాల రాఘవులు, గుంటూరు సత్యనారాయణ, బీరం అరుణ, యం.సూర్య కుమారితో పాటు ఇంకా అనేక మంది కవులు, రచయితలు, కళాకారులు తెలుగు భాషాభిమానులు అందరూ ప్రభుత్వం నిర్ణయం తమను ఎంతగానో మంత్రముగ్ధుల్ని చేసిందని వారికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. అలాగే డిగ్రీ ద్వితీయ సంవత్సరంలో తొలగించిన తెలుగును మరలా ప్రవేశ పెట్టాలని, రాష్ట్రమంతటా అన్ని దుకాణాలపై కూడా తెలుగులో ఫలకాలు ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని, సాహిత్య సాంస్కృతిక సంస్థలను, కవులను కళాకారులను ఆదుకోవాలని కోరారు.

## ప్రజా కళావేదిక క్యాలెండర్ ఆవిష్కరణ



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రజా కళావేదిక రూపొందించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ శనివారం ఆవిష్కరించడం జరిగినది. మంగమూరు రోడ్‌లోని ప్రముఖ ఆడిటర్ దీవి రోశయ్య, ప్రముఖ బిల్డర్ తలతోటి జేమ్స్ ఈ క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కంకణాల నాగరాజు కోటేశ్వరరావు, జాగర్లమూడి వీరాంజనేయులు, మారెళ్ళ సుబ్బారావు, తన్నీరు సురేష్, వెంగయ్య తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రజా కళా వేదిక కార్యదర్శి ఎల్లంపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా క్యాలెండర్‌ని దాతల సహకారంతో ప్రచురించటం జరుగుతుందన్నారు. ఈ నూతన సంవత్సరం అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు.

## ఎస్ఎస్ఎన్‌లో బ్రెయిలీ జయంతి వేడుకలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: జాతీయ సేవా పథకంలో భాగంగా స్థానిక మంగమూరు రోడ్డులోని ఎస్ఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో ప్రపంచ బ్రెయిలీ దినోత్సవ వేడుకలు జరిగినట్లు కళాశాల డైరెక్టర్ కామ్ ప్రిన్సిపాల్ వై.సత్యనారాయణ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రెయిలీ గొప్పతనం గురించి ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు టి.రాజేంద్ర బాబు, కె.రవితేజ, ఎస్కె నిరూషా, వైస్ ప్రిన్సిపాల్ టి.రాజశేఖర్ రెడ్డి, అధ్యాపకులు, పార్థసారధి, హనోక్ తదితరులు పాల్గొన్నారు.

## 101 భూ సమస్యలు పరిష్కారం



నగరం, మేజర్‌న్యూస్ : ఎంతో కాలంగా అసంపూర్తిగా ఉన్న భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు దోహదపడతాయని మండల తహశీల్దారు నాంచారయ్య అన్నారు. శనివారం మండల కేంద్రమైన నగరంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఇప్పటి వరకు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో నిర్వహించిన సదస్సుల్లో 233 భూ సమస్యల పరిష్కారానికి ఫిర్యాదులు అందాయని, వాటిలో ఇప్పటి వరకు 101 సమస్యలను పరిష్కరించామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు, గ్రామ సర్పంచ్ ఇంకొల్లు రామకృష్ణ, ఆయా గ్రామాల విఆర్‌ఓలు, సర్వేయర్లు, దేవాదాయ ధర్మాదాయశాఖ సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకుడు గుడారంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని కొత్తూరు ఎంపీపీ పాఠశాలలో అవగాహన కార్యక్రమం సీజనల్ వ్యాధులు, ర్యాలీ నిర్వహించారు. ఇందులో సబ్-యూనిట్ ఆఫీసర్, ఆర్.నాగేంద్ర రెడ్డి, ఇజ్రాయెల్ కందుల యంపిహెచ్‌యస్, సరస్వతీ బాయి, ఏ.ఎన్.ఎం. ఆశా, పాఠశాల ఉపాధ్యాయుడు, పిల్లలు పాల్గొన్నారు.

# హైందవ శంఖారావానికి లక్షలాదిగా తరలిరండి

మార్కాపురం, మేజర్‌న్యూస్: నేడు విజయవాడలో జరిగే హైందవ శంఖారావానికి లక్షలాదిగా హింధూబంధువులందరూ తరలి రావాలని ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు. హిందూ సమాజంపై, హిందూ దేవాలయాలపై ఉన్మాదంతో కుట్రపూరితంగా దాడులు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ తలపెట్టిన ఈ హైందవ శంఖారావంలో ప్రతి హిందువు బాధ్యతగా పాల్గొనాలన్నారు. హిందూధర్మం పటిష్టత కోసం చేపట్టిన పోరాటానికి నాందీప్రస్తావన విజయవాడ సమీపంలోని కేసరపల్లిలో జరగబోయే హైందవ శంఖారావం బహిరంగ సభ అని ఏలూరి అన్నారు. కొందరు దురుద్దేశంతో హైందవ శంఖారావాన్ని వక్రీకరించడం తగదన్నారు. దేశంలోని హింధువులంతా ఏకం కావాల్సిన ఆవశ్యకత ప్రస్తుతం ఉన్నదని అన్నారు. అలాగే



హిందువుల ఐక్యతే దేశానికి శ్రీరామరక్ష అని అభిప్రాయపడిన ఏలూరి హిందూ సమాజం ప్రమాదంలో పడితే దేశమే ప్రమాదంలో పడుతుందని చెప్పారు. ఇతర దేశాల్లో మన సనాతన ధర్మంపై, హైందవ మత విశ్వాసాలపై జరుగుతున్న దాడులు అరికట్టాలన్నా, మన ధర్మాన్ని కాపాడుకోవాలన్నా మనమంతా ఏకం కావాలని అందుకే హైందవ శంఖారావానికి తరలివచ్చి మన ఐక్యతను ప్రదర్శించాలని ప్రతి హిందూ బంధువుకు విజ్ఞప్తి చేస్తున్నానని డాక్టర్ ఏలూరి అన్నారు.

# శ్రీ కామాక్షి స్వర్ణకార సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల స్వర్ణకార సంగం కార్యవర్గ ఎన్నిక బాపట్ల పట్టణ న్యూ షరాఫ్ బజార్ వద్ద స్వర్ణకారుల కార్యాలయం లో సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి గౌరవ అధ్యక్షులు మాచర్ల యోగేశ్వరరావు, గౌరవ సలహాదారులు అనుపోజు మధుసూదన్ రావు, ప్రెసిడెంట్: మొగంటి అనిల్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ పటాన్ అన్వర్ ఖాన్, సెక్రెటరీ పటాన్ జిలాని ఖాన్, జాయింట్ సెక్రెటరీ షేక్ అబ్దుల్ జమీర్, ట్రెజరర్ వాసా భక్తుల లక్ష్మీనారాయణ, కార్యవర్గ సభ్యులుగా, తరిణి రాజేష్, కందేపి శ్రీనివాస్, ధవలేశ్వరం చిదంబర చారి, తామరాడ జేజి మృత్యుంజయ కుమార్



లను ఎన్నిక చేయడం జరిగింది, అనంతరం సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# షెడ్యూల్ కులాల కులగణనపై సామాజిక తనిఖీ

బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ( జి.ఓ. ఆర్.టి.నెం. 265, %స్%. 31.12.2024) మేరకు జనవరి 7 వ తేదీ వరకు షెడ్యూల్డు కులముల కులగణనపై సామాజిక తనిఖీ నిర్వహించి, అభ్యంతరాలు స్వీకరిస్తామని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి శనివారము ఒక ప్రకటనలో తెలిపారు. షెడ్యూల్డు కులముల కులగణన వివరాలను గ్రామ/వార్డు సచివాలయాల్లో ప్రదర్శించామని, దీనిపై వచ్చేఅభ్యంతరాలను వచ్చే 11.01.2025 వరకూ క్షేత్రస్థాయిలో పరిశీలిస్తామన్నారు. కులగణనవివారాలను వచ్చే నెల 17న సచివాలయాల్లో ప్రదర్శిస్తామని తెలిపారు. కులగణనపై వచ్చినఅభ్యంతరాలు, గ్రీవెన్సు మూడు దశల్లో తనిఖీలుంటాయన్నారు. పేరు, ఆధార్ నెంబరు. పుట్టిన తేది. వయస్సు. ఉపకులం, మరుగుదొడ్డి, త్రాగునీటిసౌకర్యాలు, విద్యార్హత, వృత్తి, వ్యవసాయం వంటి వివరాలను సచివాలయాల్లో ప్రదర్శిస్తారని వివరించారు. పౌరులు నుంచి వచ్చిన అభ్యంతరాలను వి.ఆర్.ఓ. క్షేత్ర స్థాయిలో వాస్తవాలను పరిశీలించి. ఆర్.ఐ కి నివేదిస్తారన్నారు. వీటిని ఆర్.ఐ పరిశీలించి తహసిల్దారుకి సమర్పిస్తారు. అనంతరం తహసిల్దారు, విఆర్, ఆర్ఎస్ఐ నివేదికలలోని వివరాలను పరిశీలించి, తుది ఆమోదం తెలిపి. వివరాలు భద్రపరుస్తామని తెలిపారు. ఈ వివరాల్లో ఖచ్చితత్వాన్ని పెంపొందించేందుకు సహాయ సాంఘిక సంక్షేమ అధికారులతో 50 మంది వివరాలను తనిఖీ చేస్తారని.సామాజిక తనిఖీ విధానాన్ని జిల్లా కలెక్టరు, ఆర్డీఓలు, ప్రత్యేక అధికారులు పర్యవేక్షిస్తారని జిల్లా కలెక్టర్ తెలియజేశారు.

## రామలింగయ్య కుటుంబాన్ని పరామర్శించిన బెల్లంకొండ దంపతులు



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: ఇటీవల గుండె పోటుతో మృతి చెందిన పొదిలి మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, చినమనగుండం మాజీ సర్పంచ్ చప్పిడి రామలింగయ్య కుటుంబ సభ్యులను శనివారం బిజెపి అధికార ప్రతినిధి, కంబాలపాడు బెల్లంకొండ కళాశాల అధినేతలు బెల్లంకొండ విజయలక్ష్మి, బెల్లంకొండ శ్రీనివాస్ లు పరామర్శించారు. అనంతరం ఆయన సతీమణి ఆదిలక్ష్మి , కుమార్తె, కుమా రులు రాజేష్, రాహుల్ ను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చప్పిడి రామలింగయ్య తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీకి చేసిన సేవలు, సర్పంచ్ గా గ్రామానికి చేసిన అభివృద్ధిని వారు గుర్తు చేసుకున్నారు.

## ఆర్డబ్ల్యూఎస్ డీఇ , ఏఇలకు శుభాకాంక్షలు తెలియజేసిన ఖుద్దూస్



పొదిలి, మేజర్‌న్యూస్: ఆర్డబ్ల్యూఎస్ డీఇ లక్ష్మణ్ నాయక్, ఏఇ నారాయణస్వామిలను శనివారం టిడిపి పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్, టిడిపి మైనార్టీ యువ నాయకులు ముల్లా ఖయ్యూం లు కలిసి శాలువా కప్పి, పూలమాలలు వేసి, మెమొంటోలను అందించి నూతన సంవత్సర, ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

# వన్‌స్టాప్ ఫెసిలిటీ సెంటర్‌ను ప్రారంభించిన తేళ్ల రవికుమార్





పొదిలి, మేజర్‌న్యూస్: వన్ స్టాప్ ఫెసిలిటీ సెంటర్ ను శనివారం స్థానిక బెల్లంకొండ నగర్ లో వెలుగు ప్రాజెక్టు డైరెక్టర్ పి రమేష్ నగర పంచాయతీ కమిషనర్ శ్రీనివాస రావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ తేళ్ల రవి కుమార్ మాట్లాడుతూ వన్ స్టాప్ ఫెసిలిటీ సెంటర్ను పొదిలి, కొనకనమిట్ల రెండు మండలాలకు కేటాయించడం జరిగిందన్నారు. దీనికి ఒక్కొక్క మండలానికి 150 మంది చొప్పున ఎంటర్ ప్రెన్యూర్ టార్గెట్ గా ఇవ్వటం జరిగిందని తెలియజేశారు, డ్వాక్రా గ్రూపుల్లో సభ్యులుగా ఉన్నవారు వారి కుటుంబ సభ్యులు ఎంటర్ప్రైజెస్ పెట్టుకోవడానికి అర్హత ఉంటుంద ని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి ఇంటికి ఒక ఎంటర్ ప్రెన్యూరు ఉండే విధంగా చూడాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు.

వారి సూచనల మేరకు పొదిలి, కొనకనమిట్ల మండలాలకు మంచి అవకాశాలు వచ్చాయని తెలియజేశారు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రమేష్ మాట్లాడుతూ బ్యాంకుల ద్వారా స్త్రీనిది ద్వారా బ్యాంకు లింకెజి ద్వారా మరియు ఓ.ఎస్.ఎఫ్ ద్వారా ఫండ్ లభిస్తుందని దీనిని ఉపయోగించుకొని మంచివి మరియు పెద్దవి యూనిట్స్ నెలకొల్పి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు, కార్యక్రమ ంలో డిస్టిక్ ప్రాజెక్టు మేనేజర్ పి.డేవిడ్, మార్కాపురం ఏరియా కోఆర్డినేటర్ ఓ. సుధాకర్ , పి పి యం ఒఎస్ఎఫ్ బి. సుబ్బారావు, పొదిలి, కొనకనమిట్ల ఏపీవోలు కే.గోపాల కృష్ణ, బి.సుధాకర్ ,సీసీ లు రాజయ్య, వెంకటరెడ్డి ఓ ఎస్ ఎఫ్ మేనేజ్మెంట్ కమిటీ మెహరున్నిష, ఈశ్వరమ్మ, డిటిఈ కృష్ణారెడ్డి, అకౌంటెంట్ శ్రీదేవి , బిటిసిలు,బీడీఎస్పీలు, వీఏవోలు పాల్గొన్నారు.

# ఏపీఈఆర్‌సి బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ

బాపట్ల మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ మధ్య ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రతిపాదించిన వార్షిక ఆదాయ అవసరాలు, రిటైల్ ధరలపై బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణను నిర్వహిస్తున్నామని. ఈ కార్యక్రమానికి సంబంధించి ప్రతి విద్యుత్ సర్కిల్, డివిజన్ కార్యాలయంలలో ఏర్పాట్లు చేశారు.అలాగే బాపట్ల డివిజన్, బాపట్ల సర్కిల్ పరిధిలోని పట్టణ, గ్రామాలలోని వినియోగదారులందరు పాల్గొని తమ అభిప్రాయాలను ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి వారికి తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమము 07.01.2025, 08.01.2025 తేదీల్లో విజయవాడ బృందావన్ కాలనీలోని ఏ కన్వెన్షన్ సెంటర్ లో 10.01.2025 న కర్నూలు ఏ.పీ.ఈ.ఆర్.సి కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉదయము 10:30 నుండి మధ్యాహ్నం 1:00 వరకు మధ్యాహ్నం 2:00 నుండి సాయంత్రం 4:30 వరకు జరుగునని తెలిపారు.



## వివాదస్పద సిసి రోడ్డుకు పరిష్కారం చూపిన అధికారులు

తర్లుపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం పల్లె ప్రగతి కోసం గ్రామాభివృద్ధి కోసం సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని నిధులు వెచ్చించటం అందరికి విధితమే విషయానికి వస్తే తర్లుపాడు మండలం పోతలపాడు గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణం కోసం పనులు మొదలు పెట్టగా కొన్ని రోజులక్రితం అయితే సీసీ రోడ్డు వేయద్దు ఇది రస్తా కాదు అంటూ



పోతలపాడు గ్రామానికి చెందిన రావులపల్లి రమణయ్య, వెంకటేశ్వర్లు, కాశమ్మలు అడ్డుకోగా శనివారం నాడు ఎంపీడీఓ చక్రపాణి ప్రసాద్, ఈపిఓ ఆర్డీ టీ సుకుమార్, తహసీల్దార్ యూ.విజయ భాస్కర్ రికార్డుల పరంగా ఇది గ్రామ కంఠంలో రస్తా అని తెలిపారు. ఇరు వర్గాల మధ్య కొంతమేరా వాగ్వాధం జరుగగా తర్లుపాడు ఎస్ఐ బి.బ్రహ్మనాయుడు సర్దుమని చేసి మండల అధికారుల సమక్షంలో పంచాయితీ కార్యదర్శి రామాంజనేయ రెడ్డి సిసి రోడ్డుకు మార్కింగ్ వేయించారు. జెసిబి ద్వారా రోడ్డు పనులు జరిగేలా దగ్గర ఉండి మండల అధికారులు పరిష్కారం చూపటంతో ఆ వీధి ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## కె.వి.నరసయ్య లక్ష్మమ్మ ప్లస్ కళాశాల విద్యార్థులకు భోజనపథకం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ విద్యార్థులకు డొక్కాసీతమ్మ మధ్యాహ్నభోజన పథకం ప్రవేశపెట్టినట్లు ప్లస్ కళాశాల విద్యార్థులకు వరంలాంటిదని ఎంఇఓ ఆర్.కొండారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని శీలంవారిపల్లె కదిరి వెంకటనరసయ్య లక్ష్మమ్మ జిల్లాపరిషత్ ప్లస్ కళాశాలలో విద్యార్థులకు ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన డొక్కాసీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఇఓ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధి కోసం ప్రాధాన్యత ఇస్తూ ప్లస్ కళాశాలలో చదువుతున్న ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అందిస్తున్నట్లు అదేవిధంగా ఉచితంగా పుస్తకాలు వసతులు కల్పిస్తున్నట్లు అన్నారు. ఈ సందర్భంగా ప్లస్ కళాశాల ఆవరణలో నిర్మాణం పూర్తిచేసుకున్న వసతిభవనం త్వరలో ప్రారంభించడం జరుగుతుందని విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతస్థాయిలో రాణించాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంఇఓ కొండారెడ్డి, హెచ్‌యం యన్.తిరపతయ్య, పియంసి ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాల అమలులో జాప్యం అన్యాయం

### – ఐద్వా రాష్ట్ర నాయకురాలు డి. శ్రీనివాసకుమారి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : గత ఎన్నికలకు ముందుగా రాష్ట్ర ప్రజలకు, ప్రత్యేకంగా మహిళలకు అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం వాగ్దానాలు అమలు చేయడంలో విపరీతమైన జాప్యానికి పాల్పడుతున్నదని విమర్శించారు. స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో శనివారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లాస్థాయి విస్తృత సమావేశం ఊసా రాజ్య లక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస కుమారి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ పథకాలు ప్రకటించి ఓట్లు పొందిన రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికల అనంతరం గడచిన ఏడు నెలల కాలంలో దీపం పథకం తప్ప మిగిలినవి అమలు చేయలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు జీ.వి. కొండారెడ్డి, ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి, జి.భానుమతి, పి. రత్న, కె. శాంత కుమారి, యస్.కె షమీల, యస్.కె మదారమ్మ, బి. రంగమ్మ, బి. పెద్దగోవిందమ్మ, యస్‌డి. రమీజ, కె. ధనలక్ష్మి, బి.రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.





# ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద్ద దోర్నాలలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని శనివారం కూటమి తెలుగుదేశం నాయకులు అధికారులు పాల్గొని ప్రారంభి ంచారు. మండల విద్యాశాఖ అధికారి బి.మస్తాన్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఇకపై ఇళ్ల నుంచి మధ్యాహ్న భోజనం తెచ్చుకోవాల్సిన అవసరంలేదు. పాఠశాలల తరహాలోనే జూని యర్ కళాశాలల్లో కూడా విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజనాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందు బాటులోకి తీసుకు వచ్చింది. 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం' పేరుతో ఇంటర్ విద్యార్థులకు ఈ నెల నాలుగో తేదీ నుంచి మధ్యాహ్న భోజనం అందుబాటులోకి తెచ్చాం అన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మహాలక్ష్మమ్మ, తెలుగుదేశం సీనియర్ నాయకులు వల్లపునేని కాశయ్య, రావికింది సుబ్బరత్నం, ఒంగోలు పార్లమెంట్ మైనార్టీ నాయకులు షేక్. మాబు. తెలుగుదేశం నాయకులు కొప్పుల సుబ్బారెడ్డి, తంగిరాల చెన్నారెడ్డి, కటికల దానం, కళాశాల విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు డొక్కా సీతమ్మ పథకం వరం

కొమరోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కళాశాల విద్యార్థులతో సహా మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టి డొక్కా సీతమ్మ పథకం పేరుతో ఏర్పాటు చేసిన కార్యక్రమం పేద విద్యార్థుల పాలిట వరం లాంటిదని మండల తెలుగుదేశంపార్టీ నాయకుడు ముత్తుముల సంజీవరెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌లు పేద విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందించడమే లక్ష్యంగా డొక్కా సీతమ్మ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని, దీనిని పేద విద్యార్థులంతా ఉపయోగించుకొని సక్రమంగా నిర్వహించి పేద విద్యార్థుల ఆకలి తీర్చినప్పుడే లక్ష్యం నెరవేరుతుందని తెలియజేశారు. విద్యా సంవత్సరం చివరి దశకు వచ్చినందున రెండు నెలలపాటు ఉన్నత పాఠశాల ఏజెన్సీ ద్వారానే మధ్యాహ్న భోజన పథకాన్ని కొనసాగించి, అనంతరం కళాశాలకు కొత్త ఏజెన్సీని ఏర్పాటు చేసి పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని, అయితే నిర్వాహకులు ప్రభుత్వ లక్ష్యం నెరవేర్చే దిశగా సక్రమంగా నిర్వహించి మంచి పేరు తీసుకురావాలని,అలాగే విద్యార్థులు ఈ పథకాన్ని వినియోగించుకొని విద్యా లక్ష్యాలను నెరవేర్చుకోవాలని తెలియజేశారు.



కార్యక్రమంలో స్థానిక ఎంఈఓ వెంకటరత్నం, మాజీ మండల ఉపాధ్యక్షుడు ఎన్.సుబ్బరాయుడు, మాజీ సొసైటీ ప్రెసిడెంట్ సుబ్బారెడ్డి, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ నారాయణ, కళాశాల ప్రిన్సిపాల్, పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆహార పదార్థాల్లో కల్తీని గుర్తించటం ఎలా ?



నీరు, కొవ్వు పదార్థాల కల్తీ తెలుసుకునేందుకు లాక్టో మీటరుతో పాల సాంద్రతను పరీక్షించినపుడు మామూలు పాలలో అయితే విలువలు 1,030 లాక్టో మీటర్ తో పాలను పరీక్షచేసినప్పుడు వాటిలో కొవ్వు పదార్థాలతో కూడిన పాల విలువ 1030 కంటే ఎక్కువ ఉంటుంది

పిండి పదార్థాల కల్తీని తెలుసుకునేందుకు పరీక్షానాళికలో కొన్నిపాలు తీసుకొని దానిని వేడి చేసి చల్లార్చి రెండు, మూడు చుక్కలు అయోడిన్ కలిపితే వెంటనే నీలి రంగు వచ్చినట్లయితే పిండి పదార్థంతో కల్తీ అయినట్లు తెలుస్తుంది.

యూరియాతో కల్తీని గుర్తించేందుకు పరీక్ష నాళికలో ఒక స్పూను పాలు తీసుకొని రెండు చుక్కలు మోతైమాల్ నీలి ద్రావణం వేసినప్పుడు యూరియా కలిపిన పాలు పది నిమిషాల తర్వాత నీలి రంగులోకి మారుతాయి.

యూరియేన్ స్ట్రిప్స్ తో కూడా ఈ పరీక్ష చేయవచ్చు. యూరియేన్ స్ట్రిప్స్ పై ఒక స్పూన్ పాలు వేసినప్పుడు నీలం రంగులోకి మారితే కల్తీ ఉందని తెలుస్తుంది.

బట్టల సోడా, డిటెర్జెంట్ పౌడర్ తో కల్తీని తెలుసుకు నేందుకు ఒక పరీక్ష నాళికలో స్పూన్ పాలు తీసుకొని బ్రొమోక్రిసాల్ నీలి ద్రావణం వేయాలి. 10 నిమిషాల తర్వాత కల్తీపాలు ముదురు నీలి రంగుకు మారుతాయి.

**పంచదార, బెల్లం, తేనె:**

పంచదారలోసుద్ద ముక్కపొడి ఇసుక, రాళ్ళు కలుపుతారు. వీటితో కల్తీ వల్ల ఉదర వ్యాధులు, చిన్నపేగులలకు హాని కలగడం జరగొచ్చు. ఒక గ్లాసు నీటిలో పంచదారను కరిగించి కదపకుండా ఉంచితే సుద్దముక్క పొడితో కల్తీ అయితే సుద్దముక్క పొడి గ్లాసులో కిందికి చేరుతుంది. కొంచెం పంచదారను ఒక గ్లాసు నీళ్ళలో వేసినప్పుడు పంచదార నీటిలో కరిగిపోతుంది. కానీ ఇసుక, రాళ్ళు నీటిలో కరగకుండా అడుగుకి చేరతాయి. తేనెలో పంచదార, బెల్లం పాకం కలుపుతుంటారు. దీనివల్ల ధన నష్టమేగాకుండా ఆ తేనె నిల్వ ఉండదు.

ఈ కల్తీని కనుగొనేందుకు కొంచెం దూదిని తేనెలో ముంచి అదూదిని అగ్గిపుల్లతో కాలిస్తే కల్తీ లేని తేనె బాగా మండుతుంది. కల్తీ ఉన్నట్లయితే దానిలో ఉన్న నీరు దూదిని కాలని వ్వదు. కాలినా చిటపట శబ్దం వస్తుంది.

బెల్లంలో మిఠాయి రంగు లేదా మెటానిల్ ఎల్లో కల్తీ చేస్తుంటారు. వీటితో కల్తీవల్ల మగవారిలో టెస్టిస్ దెబ్బ తింటాయి. ఈకల్తీని కనుగొనేందుకు కొంచెం బెల్లం తీసుకొని దానికి ఒక మి.లీ. హైడ్రోక్లోరికామ్లాన్ని కలపాలి. అప్పుడు లేత ఎరుపు (పింక్) రంగు కనిపిస్తే దానిలో మెటానిల్ ఎల్లో కల్తీ ఉందని గుర్తించాలి.